సంపుటం 12 సంచిక 265

రిజిస్టర్ నం. B 45 స్థాపితము 1925

గోలకొండపత్రిక

17—10—1959 హైదరాబాదు శనివారం

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం. ఏ

4 పేజీలు
7 నయాపైసలు

101033

చక్కెర నిల్వలకు శ్రీపాటిల్ సంకల్పం

మద్రాసు, అక్టో 16: కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్- కె- పాటిల్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ వచ్చే కొద్ది సంవత్సరాలలో దేశీయ ఉత్పత్తినుండే రెండున్నర లక్షల టన్నుల చక్కెరను నిల్వచేయాలని తాను సంకల్పిస్తున్నానన్నారు. చక్కెర అధికోత్పత్తికి భారత ప్రభుత్వం ప్రోత్సాహాన్నిస్తూ ఒక పథకాన్ని పక్షం రోజులలో ప్రకటిస్తుంది. ఆ పథకంవలన రైతులు ఎక్కువ చెఱకును పండిస్తారనీ. చక్కెర ఉత్పత్తి పెరుగుతుందనీ ఆయనన్నారు అయితే వీటివలన చక్కెర ధరలలో అంత మార్పు రాదన్నారు—

చైనా కాళీచేయకుంటే సంఘర్షణ తప్పదు

వియన్నా, అక్టో 16: చైనా దురాక్రమణ జరిపిన భారత భూభాగంనుండి వెళ్ళిపోకుండా ఉండాలని చైనా పట్టుబడితే సంఘర్షణ తప్పదని ఆస్ట్రియాలోని భారత రాయబారి శ్రీ ఆర్దర్ లాల్ నేడిక్కడ విలేఖరులకు చెప్పారు. చైనాతో సరిహద్దు నిర్దేశించేందుకు రాయబారాలు జరపడానికి తాము సిద్ధమేననీ అయితే దానికి ముందు చైనాదళాలు దురాక్రమణ జరిపిన ప్రాంతాన్ని కాళీచేయాలని శ్రీ నెహ్రూ స్పష్టపరిచారనీ ఆయనన్నారు—

అస్సాం గవర్నర్ జనరల్ శ్రీ నగేశ్ రేపు షిల్లాంగ్ నుండి బయలుదేరి వెళ్ళి తూర్పు సరిహద్దు ఏజన్సీలో సరిహద్దు పరిస్థితిని చూస్తారు—

రు.3,600 నికరదాయం వచ్చేభూమియే పరిమితిగా ఉండాలి

ఉభయ కార్పొరేషన్లను వెంటనే విలీనం చేయాలి

అప్పుడది ప్రథమశ్రేణి కార్పొరేషన్ అవుతుందని ప్రధాని నెహ్రూ సలహా

త్వరలోనే లీనీకరణ జరగవచ్చునని ముఖ్యమంత్రి

హైదరాబాద్, అక్టోబర్ 16

హైదరాబాద్, సికింద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్లను వెంటనే విలీనం చేయడం మంచిదనీ, గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ పౌరులకు మరింతగా సేవచేయగలదనీ యిటీవల హైదరాబాద్ వచ్చిన ప్రధాని నెహ్రూ అన్నారు.

హైదరాబాద్ మేయర్ శ్రీ రోషన్ అలీఖాన్ యీ విషయాన్ని వెల్లడిస్తూ బేగంపేట విమానాశ్రయం వద్ద ఆయనకు వీడ్కోలిచ్చేటప్పుడు సికింద్రాబాద్ జనాభా 8 లక్షలు, హైదరాబాద్ జనాభా 12 లక్షలు అని తెలుసుకొన్న ప్రధాని వెంటనే రెండు కార్పొరేషన్లనూ ఎందుకు విలీనంచేయరు? అని ప్రశ్నించారన్నారు. విలీనానంతరం అది ప్రథమశ్రేణి కార్పొరేషన్ అవుతుందన్నారు. దానిపై మేయర్ హైదరాబాద్ కార్పొరేషన్ అందుకు సముఖంగా ఉందనీ, సికింద్రాబాద్ వ్యతిరేకిస్తున్నదనీ చెప్పారు. ఆసందర్భంలో ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి, సికింద్రాబాద్ మేయర్ శ్రీ సత్యనారాయణగుప్త కూడా అక్కడేఉన్నారు.

తానీవిషయాన్ని చేపట్టానని, త్వరలోనే లీనీకరణ జరుగుతుందని విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి ప్రధానికి చెప్పారట. (ఎ. ఎన్. ఎస్.)

సుత్లజ్ కాటనుమిల్లు యజమానులు

పశ్చిమ పాకిస్తాన్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ చే శైలుశిక్షల మినహాయింపు

లాహోర్, అక్టోబర్ 16

భారత జాతీయులగు గజానన్ దాల్మియా, హరికృష్ణ పచీసియా, పండిత్ జగన్నాథ్ గారలకు పశ్చిమ పాకిస్థాన్ మార్షల్‌లా అడ్మినిస్ట్రేటర్ విధించిన శిక్షలు మినహాయింపు ఇవ్వబడినవి. వీరంతా సుత్లజ్ కాటన్ మిల్సు యజమాని వర్గంలో చేరినవారు. శైలుశిక్ష మినహాయింపు చేయబడినదా కోర్టు వీరికి విధించిన జరిమానాల చెల్లించవలసి ఉంటుంది.

ఆడదొంగల జట్టు

హైదరాబాద్, అక్టోబర్ 16

నెల్లూరుజిల్లా బిట్రగుంటకు చెందిన దొంగల జట్టులో 30 మంది ఉన్నారనీ, అందులో 21 మంది స్త్రీలను ఖమ్మం పోలీసులు అరెస్టుచేశారనీ నేడిక్కడికి చేరిన సమాచారంవలన తెలుస్తున్నది. (ఈ వివరాలు కొన్ని నిన్న నేయిచ్చాం) 30 మంది స్త్రీలు మూడు జట్లుగా విడిపోయి, చంకలో పసిబిడ్డల్ని వేసుకొని కొందరు, గర్భాలతో కొందరు చాలా గౌరవనీయమైన కుటుంబాలకు చెందినవారుగా తిరుగుతూ సినిమా థియేటర్లు, ఉత్సవాలు, స్త్రీల సమావేశాలలో తమ కార్యకలాపాల్ని కొనసాగిస్తున్నారట.

జట్టులోని ఒక స్త్రీ సినిమా హాలులో ఒకామె నెక్‌లెస్‌ను అపహరించి మిగిలిన సందర్భంగా వీరంతా అరెస్టయినారు. (ఎ.ఎన్. ఎస్.)

ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు టెండర్లు

రాష్ట్రప్రభుత్వంచే పరిశీలన

హైదరాబాద్, అక్టో 13

రు. 80 కోట్ల వ్యయంతో కూడుకొన్న ఎరువులఫ్యాక్టరీని కొత్తగూడెంలో స్థాపించుటకు యునైటెడ్ స్టేట్సు జపాన్ మరియు కొన్నిఐరోపాదేశాల నుండివచ్చిన టెండర్లను రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది.

భారతదేశం కోసం డెస్సింగ్ కర్మాగారం

మాస్కో, అక్టోబర్ 16

పాలుకు 2,000,000 టన్నుల బొగ్గును శుద్ధిచేయగల ఒక డెస్సింగ్ కర్మాగారాన్ని భారత దేశంకోసమై సోవియట్ ప్రవీణులు డిజైన్ చేశారు. భారత జాతీయ బొగ్గు వ్యాపార సంస్థకూ, సోవియట్ దేశపు "భారీ పారిశ్రామిక యంత్ర సామగ్రి ఎగుమతి" సంస్థకూ మధ్య జరిగిన ఒడంబడిక నమనరించి యీ డిజైన్ తయారు చేయబడింది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో కోర్బా బొగ్గుగనుల ప్రాంతంలో యీ కర్మాగారం నెలకొల్పబడుతుంది. ఇక్కడ సోవియట్ డిజైన్ నమనరించే పెద్ద బొగ్గుగనులు నిర్మించబడతాయి.

సోవియటు డిజైన్‌ను అనుసరించి యీ ప్రాంతంలో బొగ్గుగని యంత్రాల మరమ్మత్తుకై ఒక కర్మాగారం కూడా నెలకొల్పబడుతుంది. కోర్బాలో నెలకొల్పబడే యీ మూడు పారిశ్రామిక సంస్థలకూ యంత్రాలలో చాలభాగం, భారత దేశానికిచ్చిన దీర్ఘకాలిక ఋణం వడ్డుమీద, సోవియట్ దేశం సరఫరా చేస్తుంది.

అక్టోబర్ 27, 28 లలో గవర్నర్ల సమావేశం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

రాష్ట్ర గవర్నర్ల వార్షిక సమావేశం అక్టోబర్ 27, 28 తేదీలలో రాష్ట్రపతి భవనంలో జరుగుతుందని నేడిక్కడ ప్రకటించబడింది.

కర్నూలు మున్సిపల్ అధ్యక్షుని ఎన్నిక

కర్నూలు, అక్టోబర్ 16

కర్నూలు మునిసిపల్ అధ్యక్షుడుగా శాసనసభ్యుడు శ్రీ మహబూబ్ అలీఖాన్ తిరిగి ఎన్నుకోబడినాడు. ఆయనకు 17 ఓట్లు రాగా ఆయనతో పోటీచేసిన శ్రీ పి. ఆర్. కృష్ణారెడ్డికి 18 ఓట్లు వచ్చినవి.

ప్రధాని నెహ్రూ అక్టోబర్ 13వ తేదీన నెల్లూరులో బ్రహ్మాండమైన బహిరంగసభలో ప్రసంగించిన తరువాత వెడుతున్నప్పటి ఫొటో వెనుక జన సమూహాన్ని చూడవచ్చు—

అక్టోబర్ 13వ తిరుమలై దేవాలయాన్ని సందర్శించిన ప్రధాని నెహ్రూ అందలి కృష్ణదేవరాయలు, ఆయన భార్య కంచు విగ్రహాల్ని తిలకిస్తున్న దృశ్యం. ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డినికూడ యిందు చూడవచ్చును.

ఆంధ్రప్రదేశ్ రెవిన్యూమంత్రికి ప్లానింగ్ కమీషన్ సూచన

అన్నిరాష్ట్రాలూ ఆవిధంగా నిర్ణయించినవని వివరణ

తనరాష్ట్రంలో పరిస్థితులుభిన్నంగా ఉన్నందున రు. 5,400 పరిమితిని ఆమోదించాలని శ్రీ కె-వి- రంగారెడ్డి అభ్యర్థన

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఉభయ శాసనసభల జాయింట్ సెలక్టు కమిటీ పరిశీలనలో ఉన్న భూమి పరిమితిబిల్లుపై ప్లానింగ్ కమీషన్‌తో చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ శీతాకాల సమావేశంలో ప్రతిపాదించబడే కౌలుదారీబిల్లులోని వివిధ అంశాలకు ప్లానింగ్ కమీషన్ దాదాపు అంగీకారాన్ని తెలిపినా భూమి పరిమితిబిల్లులోని ప్రధానాంశాన్నే వ్యతిరేకించినదని తెలుస్తున్నది.

పరిమితి బిల్లులో ఏటా రు. 5,400 నికరాదాయం వచ్చే భూమి పరిమితిగా పేర్కొనబడింది. ఏటా రు 3,600 నికరాదాయం వచ్చే భూమియే పరిమితిగా నిర్ణయించబడాలని ప్లానింగ్ కమీషన్ ప్రకారంగారెడ్డికి తెలియజేసిందట వివిధ రాష్ట్రాలభూసంస్కరణల చట్టాలలో రు- 3600 ఆదాయం వచ్చే భూమియే పరిమితిగా ఉంచబడిందని కమీషన్ పేర్కొన్నదట- ఆపరిమితి నిర్ణయించబడినందున ఆంధ్రప్రదేశ్ విషయంలో మినహాయింపు సాధ్యం కాదని కూడా ప్లానింగ్ కమీషన్ పేర్కొన్నదట-

తన రాష్ట్రంలో పరిస్థితులు యితర రాష్ట్రాలలో కంటె భిన్నంగా ఉన్నవనీ, ప్రజలు ఉన్నదున్నట్లుగా బిల్లును సమర్థిస్తున్నారనీ శ్రీ రంగారెడ్డి కమీషన్‌కు వివరించారట. అందువలన కమీషన్ రు- 5,400 పరిమితిని అంగీకరించాలని రెవిన్యూ మంత్రి కోరారు.

కాంగ్రెసు అధ్యక్షురాలు మహారాష్ట్ర పర్యటనను ముగించుకొని తిరిగి రాగానే మంత్రి ఆమెను కలుసుకొని యీ పరిమితి బిల్లును వివరిస్తారు, శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చల అనంతరం శ్రీ రంగారెడ్డి మళ్ళీ ప్లానింగ్ కమీషన్‌ను కలుసుకోవచ్చు- [పి-టి-ఐ-]

రాజమండ్రి పేపర్ మిల్లు విస్తరణ

త్వరలోనే యంత్రసామగ్రికి ఆర్డరు

హైదరాబాదు, అక్టో 16

రాజమండ్రిలోని ప్రభుత్వ పేపర్ మిల్లు విస్తరణ అనతికాలంలో చేపట్టబడగలదు- విదేశాల నుండి అవసరమయిన యంత్రసామగ్రి దిగుమతి త్వరలో ఆర్డరు ఇవ్వబడుతవి- ఈమిల్లు విస్తరణకు రు- 3 కోట్లు కావాలని అంచనా- ఇందులో ఎక్కువభాగం విదేశీ వాణెంలో కావాలి- ఇప్పుడు ఈ మిల్లులో రోజుకు పదిటన్నులకాగితం ఉత్పత్తి అవుతున్నది- దీన్ని 50 టన్నులకు పెంచాలని లక్ష్యం-

—...

పశుపోషణ, మత్స్య పరిశ్రమలశాఖ డైరెక్టర్

హైదరాబాద్, అక్టోబర్ 16

ఇంతవరకూ కేంద్ర కమ్యూనిటీ అభివృద్ధి మంత్రాంగానికి సలహాదారు (రివ కాలం చూడుడు)

రాష్ట్రాలకుకావలిస్తే ప్రత్యేకఆహారజోన్

ఏర్పాటుచేసుకోవచ్చునని కేంద్రమంత్రి శ్రీ పాటిల్: పెద్దమండలాలస్థాపనకు కారణాలు

మద్రాసు, అక్టోబర్ 16

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ నేడిక్కడ విలేఖరుల గోష్ఠిలో ముచ్చటిస్తూ దేశంలో పెద్ద ఆహారమండలాల్ని నెలకొల్పి, చివరకు భారతదేశమంతా ఒకే ఆహార మండలంగా ఉండేటట్లు చేయడమే తన సంకల్పమన్నారు, అయితే రాష్ట్రాల పూర్తి అంగీకారంలేనిదే భారత ప్రభుత్వము ఏమీచేయదన్నారు. ప్రస్తుత దక్షిణ ఆహార మండలంగాక మరో రెండు ఆహారమండలాలు నెలకొల్పబడిన వచ్చునన్నారు.

మధ్యప్రదేశ్-రాజస్థాన్ ఆహార మండలంలో మధ్యప్రదేశ్ మిగులు రాష్ట్రమనీ, బెంగాల్-ఒరిస్సా మండలంలో ఒరిస్సా మిగులురాష్ట్రమనీ ఆయనన్నారు, అయితే రాష్ట్రాలు విడిగా ఉండగోరితే అలా చేయవచ్చునన్నారు.

50 లక్షల టన్నుల తిండిగింజల్ని నిల్వచేయాలనే తన సంకల్పాన్ని వివరిస్తూ అది ఏటా వంపిణీ చేయడానికి కాదన్నారు- ఎక్కడన్నా కొరతవస్తుతీరేనే అది విడుదల చేయబడుతుందన్నారు-

అమెరికాతోఏర్పాటు

అమెరికా తిండిగింజల నిల్వలకు ఏటా 500 కోట్ల రూపాయల్ని ఖర్చు చేస్తుందన్నారు- భారతదేశంలో 50 లక్షల టన్నుల్ని నిల్వచేయాలని తాము అమెరికాకు సూచించామన్నారు. క్రమేణా తిండిగింజలు భారతదేశానికి అందజేయబడుతాయి- మీకుతగినన్ని గోదాములున్నవా అని అమెరికా అడిగింది- అందువలన రాష్ట్రప్రభుత్వాల సహాయంతో వేర్ హౌసింగ్ సౌకర్యాల్ని పెంపొందించడానికి కేంద్రం పూనుకొంటున్నది-

తిండిగింజల ధరలు

తిండిగింజలధరల్ని ప్రస్తావించి, సామాన్యమానవుని ఆదాయం పెరిగిందని శ్రీ పాటిల్ అన్నారు- లోటు ఆర్థికవ్యవస్థ ప్రభావంకూడ ధరలపై పడుతుంది.

అధికారోత్పత్తి కృషి

వచ్చే కొద్దిసంవత్సరాలలో దేశ ఆహారోత్పత్తిని అధికంచేయాలనీ, దానికిగల అవరోధాల్ని తొలగించాలని భారతప్రభుత్వం నిర్ణయించినదనీ- మైనర్ ఇరిగేషన్ పనుల అభివృద్ధిపట్ల ఎక్కువ శ్రద్ధవహించబడుతుంది. తృతీయ ప్రణాళికా కాలంలో రైతులకు తేలిగ్గా ఎరువులు లభించడానికి గాను దేశంలోని వివిధ ప్రాంతాలలో ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పాలని సంకల్పించబడింది- రాష్ట్రి వారిగానే గాక జిల్లాల వారీగా, గ్రామవారీగా తిండిగింజల ఉత్పత్తికి టార్గెట్లు నిర్ణయించబడుతాయి- రాజస్థాన్‌లో ప్రారంభించబడిన యాంత్రిక సేద్యాన్ని అన్నిచోట్లా ప్రవేశపెట్టి రైతులలో ఉత్సాహాన్ని కలిగించడానికి అన్ని విధాలా ప్రయత్నం జరుగుతుంది.

ప్రతి రాష్ట్రంలో బాగా పండే జిల్లాల్ని ఎన్నికచేసి అక్కడ పంటను మరింత పెంచడానికి ఎక్కువ సౌకర్యాల్ని కలిగించడము జరుగుతుందన్నారు-

అంతకుముందు శ్రీ పాటిల్ తిండిగింజల వ్యాపారుల ప్రతినిధులతో చర్చలు జరిపారు- వ్యాపారులు కాకాలికకొరతను అవకాశంగా తీసుకొని లాభాల్ని గడించగోరితే ప్రజలప్రయోజనార్థం ప్రభుత్వం జోక్యంకల్గించుకొని కంట్రోళ్ళను విధించవలసివస్తుందని పాటిల్ వారికి చెప్పారు- పరఫరా, డిమాండ్ సహజంగాఉంటే ఏప్రభుత్వమూ కంట్రోళ్లను విధిస్తూ తనశక్తిని వ్యర్థపుచ్చదన్నారు

చక్కెరను దిగుమతిచేసుకోవాలనే సూచనని శ్రీ పాటిల్ నిరాకరించారు

ఇండియా-పాకిస్తాన్ సరిహద్దు వివాదాలు

కుదుర్చుకొన్న ఒప్పందాల్ని గట్టిగా అమలు జరపాలని ఉభయ ప్రతినిధివర్గాల అభిప్రాయం

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

భారత పాకిస్తాన్ సరిహద్దు చర్చలు నేడుకూడ కొనసాగించబడినవి. ఉభయ ప్రతినిధి వర్గాల సభ్యులు రెండున్నర గంటలపాటు ఉదయం సమావేశమైనారు. సాయంత్రం ప్రతినిధి వర్గాల నాయకులు లెఫ్టినెంట్ జనరల్ షేక్, సర్దార్ స్వర్ణ సింగ్ రాష్ట్రపతి భవనంలోసమావేశమై గంటసేపు నేటి చర్చల్ని సమీక్షించారు.

పరిహద్దుకాల్పులు, దొంగరవాణా నిరోధంలాటి సైనికఅంశాల్ని పరిశీలించే ఉపసంఘం, సరిహద్దు ప్రయాణం, వ్యాపారసమస్యల్ని పరిశీలించే ఉపసంఘం వివరంగా చర్చలుజరిపినవి. ఎవరివాదాన్ని వారు వివరించారు.

కేవలం ఒప్పందాల్ని సూత్రప్రాయంగాకుదుర్చుకొనడమేగాక వాటిని సమర్థవంతంగా అమలుజరపడానికితగు యంత్రాంగాన్ని నెలకొల్పాలని భావించబడింది లోగడ ఎన్నోఒప్పందాలు అమలుజరగకుండాపోయినవి.

నేడుకూడ నిన్నటివలెనుమైత్రీ వాతావరణంలో చర్చలు జరిగినవి-

రాయబారాలకుదిగే "దశ" నేడు వచ్చింది- రేపుకూడ చర్చలు జరుగుతాయి-

ఇండో-పాక్ ఆర్థిక సమస్యల పరిశీలన

కరాచీ, అక్టో 16: ఇండియా, పాకిస్తాన్‌ల ఆర్థికసమస్యలపైఅధికార ప్రతినిధివర్గాలమధ్య నేడుకూడచర్చలు జరిగినవి- భారతప్రతినిధివర్గానికి శ్రీ రంగాచారి నాయకుడు పాకిస్తాన్ ప్రతినిధివర్గానికి శ్రీ మజీద్ నాయకుడు- నేడు నాల్గుగంటలపాటు చర్చలుజరిగినవి- దేశవిభజనవాటి పాకిస్తాన్ ఋణం ఎంతో ఒప్పందాన్ని కుదుర్చడానికి ఉభయప్రతినిధివర్గాలూ ప్రయత్నిస్తున్నవి- రేపుకూడ చర్చలు కొనసాగుతాయి-

—...

రోదసీయానంలో వైద్యశాస్త్ర సమస్యలు

మాస్కో, అక్టో 16

'రోదసివైద్యశాస్త్రం' అనేనూతన శాస్త్రవిజ్ఞానం ప్రతినిధులు, యింకా మానవుని రోదసీయానికిగల అనేక యిబ్బందులను తొలగించడానికి కృషి చేస్తున్నారని సోవియట్ వైద్యశాస్త్ర పరిషత్తు అధ్యక్షుడు అలెగ్జాండర్ బకులెవ్ యివాళ "మెడికల్ వర్కర్" అనే పత్రికలో వ్రాశారు. ఆయనింకా యిలా వ్రాశారు: ప్రయాణంలో తీవ్ర గతివల్లనూ, విద్యుత్ కణప్రసరణవల్లనూ ప్రమాదంకలగకుండా కాపాడే సమస్యలనూ, బరువులేకపోవడం, ప్రాణవాయువు కొరత మొదలైన సమస్యలనూ వారు పరిశీలిస్తున్నారు.

మానవుడు రోదసిలోకి దూరంగా వెళ్ళుకొద్దీ విద్యుత్ కణాలవల్ల ప్రమాదం ఎక్కువపుతుంది శాలట్టి, వాటినుండి రక్షణకల్పించడం అత్యవసరం, సోవియట్ రాకెట్లలో వుంచబడిన పరికరాలసాయంతో శాస్త్రజ్ఞులు, మనవావాతావరణానికి బయటగల విద్యుత్‌కణాల కేంద్రీకరణను కొలపెట్టడమూ, కాస్మిక్ కిరణాలనుపరిశీలించడమూ చేయగలుగుతున్నారు. ఈవిధంగా లభించిన సమాచారం. రోదసీ నౌకలకుగట్టిరక్షణను కల్పించడానికి వీలుకలిగిస్తుంది.

రోదసీయానంలో వైద్యశాస్త్ర సమస్యలను సోవియట్ వైరసాలజిస్టులు పరిశీలిస్తున్నారు. వివిధ వైరస్‌లపై ముఖ్యంగా మానవశరీరంలో, దానికి హానిచేయకుండా వుండే సాప్రోఫిటిక్ అనే వైరస్‌మీదరోదసీ పరిస్థితుల ప్రభావంగురించి పరిశోధనలు చేస్తున్నారువారు. రోదసీయాన పరిస్థితులలో యీవైరస్‌లు తీవ్రమైన వ్యాధులు తెచ్చిపెట్టగలవా అన్నదొక ప్రశ్న. ప్రాథమికవివరాలనుబట్టి అవి మరీప్రమాదకరం కాజాలవని తెలుస్తూంది.

రోదసీయానంలో మానవునిఉన్నతనాడీ మండల ప్రక్రియలలో ఒడుదొడుకులు రాకుండా అరికట్టే ఔషధాలనూ, మెటబాలిక్ ప్రక్రియలను తగ్గించడానికీ, త్వరితం చేయడానికీ మందులనూ సోవియట్ ఔషధశాస్త్రజ్ఞులు పరీక్షిస్తున్నారు.

శాస్త్రజ్ఞులు రోదసీ ప్రయాణికుని ఆహార సమస్యాపరిష్కారానికిప్రత్యేక ఆహార పదార్థాలను రూపొందిస్తున్నారు.

రోదసీయానానికి సంబంధించిన అనేక శారీరక సమస్యలను పరిష్కరించడానికీ, భూమిపై మనమెరుగని ప్రమాదాలనుండి రోదసీ ప్రయాణికులను కాపాడే పద్ధతులను కనుగొనేందుకూ జంతువులపైజరుగుతున్న అనేక ప్రయోగాలు మనకు తోడ్పడతాయి-

రోదసీ ప్రయాణికుల ఆరోగ్యానికి సాధ్యాలకూ ప్రమాదంలేదని సోవియటు శాస్త్రజ్ఞులకు పూర్తి నమ్మకమేర్పడిన పిమ్మటమాత్రమే మానవుని రోదసీయానం సాధ్యమవుతుంది

-(టాస్)

విశ్వవిద్యాలయం 'పరిశ్రమ' కాదు

కార్మికవివాదంలో పారిశ్రామిక ట్రిబ్యునల్ అవార్డును రద్దుచేస్తూ రాష్ట్ర హైకోర్టు తీర్పు

(8 వ కాలం తరువాయి)

హైదరాబాద్, అక్టో 16

ఉస్మానియా విశ్వవిద్యాలయం పారిశ్రామిక వివాదాల చట్టం మేరకు "పరిశ్రమ"క్రిందకి రాదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు రూలింగ్ యిచ్చింది.

అక్కడ పెట్టబడి, కార్మికుల సహకారంగాని సంపద ఉత్పత్తి పంపిణీ సమస్యగాని లేదని ప్రధాన న్యాయమూర్తి శ్రీ చంద్రారెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎం- ఏ- అన్సారీలతో కూడిన డివిజన్ బెంచి నేడు తీర్పు యిచ్చింది.

బేసిక్ వేతనం, కరువుభత్యం పెచ్చించాలనే కొందరు ఉద్యోగుల డిమాండ్ల విషయమై వారికి విశ్వవిద్యాలయానికి మధ్య తలెత్తిన వివాదం విషయంలో హైదరాబాద్ పారిశ్రామిక వ్యాయస్థానం అవార్డును రద్దుచేయాలని విశ్వవిద్యాలయం దాఖలుచేసిన రిట్ పిటిషన్‌ను అంగీకరిస్తూ కార్మికులు, పెట్టుబడి మధ్య సహకారం ఉండటం పరిశ్రమకు చిహ్నమనీ, అట్టి సహకారం లేని ఏ విద్యాసంస్థ కూడ "పరిశ్రమ" నిర్వచనం క్రిందికి రాదనీ న్యాయమూర్తులు పేర్కొన్నారు—

డా॥ నాయుడు మైసూరు రాష్ట్ర పశుపోషణ శాఖ డైరెక్టర్‌గా 15 సంవత్సరాలపాటు పనిచేసి ఉన్నారు.

ప్రాగాటూల్స్ కార్పొరేషన్ విస్తరణ

కేంద్రంచే రు-35 లక్షలమంజూరు

హైదరాబాద్, అక్టో 16

హైదరాబాద్ నగరంలోని ప్రాగాటూల్స్ కార్పొరేషన్ విస్తరణకై రు- 35 లక్షల భారత ప్రభుత్వం మంజూరు చేసినది- ఈ విస్తరణకార్యక్రమం రెండుదశలలో జరుగుతుంది- తొలిదశలో ప్రస్తుత యూనిట్లలో ఉత్పత్తి పెంచబడుతుంది- రెండవ దశలో కొత్తవస్తువులు ఉత్పత్తి చేయబడుతవి- ఇప్పుడున్న యూనిట్లలో ఐదురకాల యంత్రసామగ్రి ఉత్పత్తి జరుగుచున్నది-

ఈ కార్పొరేషన్‌లో కేంద్రానికి అధిక వాటాలున్నాయి—

బ్రిటిష్ మంత్రివర్గంలో చేర్పులు

అణుయుగ అవసరాలకు అనుగుణంగా

లండన్, అక్టోబర్ 16

బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ మాక్మిలన్ తన కన్సర్వేటివ్ మంత్రివర్గంలో సాధారణంగా భావించబడినట్లే సెల్విన్ లాయిడ్ [55 విదేశాంగశాఖ కార్యదర్శి] డెరెక్ హీథ్ కాట్ అమెరికా [59 కోశాధికారి] ఆర్- ఎ- బట్లర్ 59 హోం సెక్రటరీల] యథాస్థానాలలో ఉంచారు.

అతే ప్రస్తుత అణుయుగానికి అనుగుణంగా బ్రిటిష్ మంత్రివర్గంలో కొత్తగా మార్పులు చేర్పులు చేయబడినాయి. అవి ఏమనగా మాజీలార్డు ప్రెసిడెంటు విన్ కౌంటు హెల్షమ్ 52 అణుశక్తి ఇతర శాస్త్రీయ విజ్ఞాన శాఖల మంత్రిగా చేయబడినాడు. ఏవియేషన్ మంత్రిగా డంకన్ శాండేస్ 51 నియుక్తమయినాడు. ఇతను పూర్వ మంత్రివర్గంలో రక్షణశాఖను నిర్వహించారు. ఈతనికి వ్యయం గమనాస్త్రాలు, రాడార్ ఎలక్ట్రానిక్స్ అప్పగించబడినవి. మాజీ కార్మికమంత్రి మక్ లాయిడ్ 45 వలసశాఖ కార్యదర్శి నియమింపబడినాడు.

మలేరియా నిర్మూలన కృషి

60 లక్షల డాలర్ల అమెరికా విరాళం

వాషింగ్టన్, అక్టోబర్ 16

ప్రపంచ ఆరోగ్య సంస్థ పాన్ అమెరికన్ ఆరోగ్య సంస్థలకు, 'శాంతి కోసం ఆరోగ్యరక్షణ' కార్యక్రమంలో భాగంగా అమెరికా 60,00,000 డాలర్లు ఇస్తుందని ఆరోగ్య, విద్య, సంక్షేమ మంత్రి ఫ్లెమింగ్ ప్రకటించారు.

"ప్రపంచ ఆరోగ్య సంస్థ విధానాన్ని ప్రపంచఆరోగ్యాభివృద్ధినీ అమెరికా ఎన్నో సంవత్సరాలుగా బలపరుస్తున్నది. దానిని పురస్కరించుకొని ఈ ధనం ఇవ్వటం జరిగింది" అని ఒక పత్రికా విలేఖరుల సమావేశములో ఆయన వెల్లడించారు.

"1959 ఆర్థికసంవత్సరంలో అంతర్జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు అమెరికా ఇచ్చిన మొత్తం సుమారు 8 కోట్ల డాలర్లు అయితే, 1960 ఆర్థిక సంవత్సరంలో ఆ మొత్తం 10 కోట్ల డాలర్లకు పెరిగింది" అన్నారాయన.

మలేరియా నిర్మూలన కార్యక్రమాల క్రింద ఈ విరాళంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ 30 లక్షల డాలర్లు, పాన్ అమెరికన్ ఆరోగ్య సంస్థ 20 లక్షల డాలర్లు ఖర్చు పెడతవి.

దివాన్ దేవిడి వద్ద

గొప్ప వేలం

18-10 1959 ఆదివారం

ఉదయం 10-00 గం॥

పెద్ద మొత్తములో గల రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాళ్లు, తలుపులు, కిటికీలు, జింక్ షీట్లు, ఇనుపదూలములు, గడ్డలు మరియు అనేకములైన నిర్మాణ వస్తువులు, ఫర్నిచర్ కాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు, ఎలక్ట్రిక్ పంఖాలు, మిలిటరీవారు ఉపయోగించిన పెద్దమొత్తపు ఫర్నిచర్ సమాచారశాఖవారుఉపయోగించిన మోటారు భాగములు, టైర్లు, ట్యూబులు, బ్యాటరీలు తదితర అలంకరణ వస్తువులు, గూడ గలవు

అక్టోబర్ 17 శనివారము తనిఖీ

జె. మూసా & సన్స్

ఆక్షనీర్స్

ఫోన్: 5111.

8 వ వారము

చందమామ ఫిల్మ్స్ వారి

సిపాయి కూతురు

(తెలుగు)

దర్శకత్వం:
పి చంగయ్య. బి ఎ.
సంగీతం:
ఎమ్. ఎస్. రాజు.

రీగల్ టాకీస్

హైద్రాబాద్.

—(పూర్తి విడుదల)

విశ్వావసు సం॥ ఆశ్వయుజ బ॥ పాడ్యమి రా 11-16 అశ్విని రా 1-18 రా 8-55 మొ: 10-40 వరకు (శాలివాహన శకము: 25-7-1881) 1959 అక్టోబర్ 17 శనివారము

శక్తి ముక్తులు కారాదు

"నేడు ప్రతి విషయములోను ఏకమగుటకుబదులు విడివడిపోవు కార్యక్రమమే సాగుచున్నది. నా రెండు చేతులు, మీ రెండు చేతులు కలిసి నాల్గు చేతులగుచున్నవి. కాని యివి ఒకదానిని మరొకటి తెగనరుకుకొనుటకుప్రక్రమించినచో సున్న మిగులును. కనుక శక్తియంతయు ఒకటిగా ఐక్యమొందవలెను".

— విశాలాంధ్ర

గోలకొండ పత్రిక

ఫోన్. నెం. 3280

1959 అక్టోబర్ 17

శనివారము

పంచాయతీ పరిపాలన

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పంచాయతీ పరిపాలన అధ్యాయము ప్రారంభమైనది. ఈసంవత్సరము విజయదశమినాడు భారత ప్రధాన మంత్రి శ్రీ జవహర్లాల్ నెహ్రూ షాద్‌నగర్ పంచాయతీ సమితికి ప్రారంభోత్సవము గావించియున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో యేర్పాటు కానున్న పంచాయతీ సమితులలో యిది మొదటిది. కొన్ని నెలల క్రింద పంచాయతీ పరిపాలనకు సంబంధించిన చట్టము నొకదానిని ఆంధ్రప్రదేశ్ శాసనసభ అంగీకరించియుండెను. ఈ చట్టము బలవంతరాయ్ కమిటీ ప్రతిపాదనలను అనుసరించి చేయబడినది. ఈప్రతిపాదనలయొక్క ముఖ్యోద్దేశము అధికార వికేంద్రీకరణ జరిపి, గ్రామ స్థాయిలోను, బ్లాకు స్థాయిలోను మరియు జిల్లా స్థాయిలోను అభివృద్ధి ప్రణాళికల నిర్వహణ బాధ్యతను ప్రజలకు అప్పగించుట.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ చట్టమునుసరించి, యీరాష్ట్రములోని మొత్తము 26 వేల గ్రామాలలో యెన్నికలు జరిగి, పదునాలుగు వేల పంచాయతులు యేర్పడినవి. ఈ గ్రామాలకు బ్లాకువారీగా రెండు నూర్ల ముప్పదియైదు పంచాయితీ సమితులు యేర్పాటు కాగలవు. ఈ యేర్పాటు డిసెంబరు మొదటి తేది వరకు పూర్తి చేయవలెనని నిశ్చయింపబడినది. అనగా నవంబర్ నెల ఆఖరు వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో పంచాయతీ సమితులు అన్నియును యేర్పాటు కాగలవు. తరువాత జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్తులను నెలకొల్పుట జరుగగలదు. ఈవిధముగా పంచాయతీ పరిపాలనకు సంబంధించి, మొత్తము యేర్పాటులు రెండు, మూడు నెలలలో జరిగి, మన అభివృద్ధి ప్రణాళికల నిర్వహణ బాధ్యతను పంచాయతీ సంఘాలు స్వీకరించగలవు.

ప్రస్తుతము యేర్పాటుచేయబడిన మొట్టమొదటి పంచాయతీ సమితియైన షాద్‌నగర్ బ్లాకులో అరువదియారు గ్రామాలు కలవు. ఈ ప్రాంతపు జనాభా రెండులక్షలు. వీటి చుట్టుపట్టు యేర్పడనున్న పంచాయతీ సమితులన్నియును ఇంచుమించుగా ఈజనాభానేకలిగియుండగలవని చెప్పవచ్చును. ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ యీ పంచాయతీ సమితికి ప్రారంభోత్సవము గావించుచు, పంచాయతీల కర్తవ్యమునుగూర్చి తమ ప్రసంగములో "...స్థానిక పరిపాలన నేటి నుండి ప్రజల యధీనమగుచున్నది; ప్రజాస్వామ్యానికి సమగ్ర స్వరూపము యిచ్చుట జరుగుచున్నది... ప్రజానీకము ముందంజ వేసి, ఆత్మవిశ్వాసముతో, బాధ్యతతో తమ అవసరాలను తామే తీర్చుకొనవలసియుండును... ఈనాటి నుండి ప్రజల అభ్యున్నతి వారి చేతులలో నున్నది...వారి నిర్ణయాలను అధికారుల సలహా, సహకారాలతో వారే అమలు పరచుకొనవలసియుండును" అని తెలిపియున్నారు. ఈ మాటలు పంచాయతీల కర్తవ్యమును చక్కగా వెల్లడిజేయుచున్నవి.

మన దేశములో ఇప్పటి వరకు పంచాయతీ పరిపాలనను సమగ్రముగా అమలుజేసిన రాష్ట్రము రాజస్థాన్. కొన్ని రాష్ట్రాలలో పంచాయతీ పరిపాలననుగూర్చి సంశయాలు, అనుమానాలు వెల్లడి చేయబడుచున్నవి. ఇటువంటి రాష్ట్రాలలో వంగ రాష్ట్రము పేర్కొనదగియున్నది. మన దేశానికి గ్రామస్థాయిలో అధికార వికేంద్రీకరణ క్రొత్తది కాదు. ఈ పద్ధతి సహస్రాబ్దాల క్రింద మన దేశములో చక్కగా అమలు జరిగియుండెను. సరిగా నిర్వహించినచో యీనాడుకూడ పంచాయతీ పరిపాలన సమర్థవంతముగా నిర్వహింపబడగలదు. ముఖ్యముగా పంచాయతీ సంఘాలు కక్షులకు, ముఠాలకు, అవినీతికి దూరముగా నుండి, గ్రామాభ్యుదయమే ప్రధాన ఆశయముగా కలిగి పని జేయుట మిక్కిలి అవసరము. ఇందుకొరకు ప్రజలలో తగిన ప్రబోధము జరుగవలసియుండును. తమ హక్కులను, బాధ్యతలను చక్కగా గుర్తించి. చిత్తశుద్ధితో నీతివంతముగా పంచాయతీ సభ్యులు తమ కర్తవ్యమును నెరవేర్చవలసియుండును. ఇట్లు జరిగినచో పంచాయతీ పరిపాలన విజయవంతముగా కొనసాగగలదని నిస్సందేహముగా చెప్పవచ్చును. ప్రజాస్వామ్య నిర్వహణలో అనుభవము అతి ముఖ్యమైనది. అనేక విషయాలను అనుభవమే సరి చేయగల అవకాశము కలదు.

హర్షునికాలంనాటి నాణెములు

బయల్పడిన వైనం

బారాబంకి, అక్టో 16

లోనిబ్రాటా పోలీసు సర్కిల్ లోని పాహావార్ గ్రామంలో హర్షునికాలంనాటి పదమూడు బంగారు నాణెములు దొరికినవి. పష్టా కాలువ యొక్క జాన్‌పూర్ శాఖగట్లు త్రవ్వకంలో కార్మికులకు ఒక మట్టి పాత్రలో ఈ నాణెములు దొరికాయి.

జూదగాండ్ర పట్టుపడి

గౌలిగూడ టెలిఫోన్ ఆఫీసుసమీప ప్రాంతంలో జూదమాడుతున్నవారు ఎనిమిదిమంది పోలీసులచే పట్టుబడినారు. వీరివద్దజూదద్రవ్యం రు- 150 పట్టుకొనబడినది. ఆ రెస్టు చేయబడిన వారు వారిపైచార్జిషీటుదాఖలుచేయబడేవరకు బెయిలుపై విడుదలచేయబడినారు.

ఉత్పత్తిహెచ్చింపులో శ్రామిక వర్గం తోడ్పాటు

అత్యవసరమని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీసంజీవయ్య వివరణ

హైదరాబాద్, అక్టో 16

విదేశాలపై భక్తి విశ్వాసాలు గల రాజకీయ పార్టీలు నడిపే కార్మిక సంఘాలలో కార్మికులు చేరరాదని రాష్ట్రకార్మికమంత్రి డి. సంజీవయ్య ఒక హెచ్చరిక చేశారు.

ఐ. ఎన్ టి. యు. సి. కి అనుబంధంగా కల కేంద్ర రైల్వే వర్కర్ సంఘ కార్యవర్గపు మూడు రోజుల సమావేశాలకు ప్రారంభోత్సవంచేస్తూ కొన్ని కార్మిక సంఘాలు రాజకీయ పార్టీలకు కేవలం అనుబంధంగా పని చేస్తున్నాయన్నారు.

ఈ కార్యవర్గ సభలకు సెంట్రల్ రైల్వే మజ్దూర్ సంఘఅధ్యక్షులు ఎస్-ఎమ్- శుక్ల అధ్యక్షత వహించారు- దీనికి సంఘపు 60 శాఖలకు చెందిన 200 డెలిగేట్లు హాజరయినారు- ఈ సంఘానికి 42 వేల సభ్యత్వం కలదు-

దేశ ప్రజలు జాతి పిత చూపిన మార్గంలోనే నడవాలని ఐ- ఎన్-టి-యు-సి- కాంగ్రెస్‌కు అనుబంధసంస్థ కాకపోయినా అట్టి ఆదర్శంతోనే పని చేస్తున్న సంస్థఅని శ్రీ సంజీవయ్య అభిప్రాయపడినారు- భారతదేశంలో కార్మిక ఉద్యమం త్రైపదళాలోకలదు- యజమానులు కార్మికులు ఆరోగ్యకరమయిన పద్ధతులలో నడచుకోవాలి- వీరిమధ్య ఏవైనా వివాదాలుకత్పన్నమయిన వానిని సవ్యంగావ్యాయంగా సామరస్య పూర్వకంగా పరిష్కరించుటకై మూడవపక్షంగా ప్రభుత్వంముందుకు రాగలదు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల క్రింద పనిచేసే కార్మికుడుగాని లేక పొలములోనో ఫ్యాక్టరీలోనో పనిచేసే కార్మికుడుగాని దేశ సిరి సంపదలఅభివృద్ధికై సర్వవిధాలా ఉత్పత్తిని హెచ్చించడానికి తోడ్పడాలని రాష్ట్ర కార్మిక మంత్రి కోరారు- "ప్రజల అసమాన త్యాగాలు అపూర్వకృషివల్ల దేశం స్వాతంత్ర్యమయినది- ప్రజలు గట్టి కృషిచేసినవే దేశం ఆర్థిక, సాంఘిక విద్యా రంగాలలో అభివృద్ధిని సాధించగలరు.

కార్మికుల సహాయ సహకారాలు లేనిది పంచవర్ష ప్రణాళిక క్రింద గల వివిధ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు సాధ్యం కాదు. ఉత్పత్తి హెచ్చింపులో గ్రామిక వర్గం ప్రభుత్వానికి తోడ్పడి తన బాధ్యతను సరిగా పక్రమంగా నిర్వర్తించాలి"-

శ్రీ సంజీవయ్య కార్మిక సంక్షేమాన్నె ప్రభుత్వం కాంక్షిస్తున్నదని అన్నారు- ప్రభుత్వం చేసిన వివిధ కార్మిక శాసనాలే ఇందుకుతార్కాణమనీ, వీని అమలునీ కొన్ని లోపాలు జరుగుతే జరుగవచ్చునని ఐతే వీని అమలు సరిగాజరిగేలా అంతా చూడాలని కోరారు-

సౌరాష్ట్ర తీరంలో నౌకముంపు

జునాగడ్, అక్టో 16

సౌరాష్ట్రతీరములో తుఫాన్‌లో చిక్కుకొన్న సామాను నౌక "ప్రేమ్‌సాయ్" దానిలో గల పూర్తి సామానుతోమునిగిపోయినది- నౌకా సిబ్బంది మాత్రం ఈదుకొని ఒడ్డుకు చేరుకున్నారు-

సూరత్ జిల్లాలోను సౌరాష్ట్ర కోస్తాలోను ఆరురోజులపాటు కురిసిన అధికవర్షాల తర్వాత గత 12 గంటలలో వీచిన తీవ్రమయిన గాడ్పులవల్ల ఎన్నో చెట్లు వేళ్ళతో కూలిపడినవి- కర్చా ఇండ్లు చాలా కూలిపడినవి- నిన్నసాయంత్రం వరకు తుఫాను వాయువులు తీవ్రంగా వుండెను- ఆ తరువాత వర్షం గాలితగ్గి ఆకాశం నిర్మలం కాజొచ్చినది- ఉవాయి కాలూ కాలోని పంటలు వరదలవల్ల పూర్తిగా తుడిచిపెట్టుకొని పోయినవి.

భారత మ్యూజియముల డైరెక్టరీ

న్యూఢిల్లీ, అక్టోబరు 16

భారతదేశంలో వివిధ మ్యూజియముల డైరెక్టరీని వైజ్ఞానిక పరిశోధన, సాంస్కృతిక వ్యవహారాల మంత్రిత్వశాఖవారు తయారుచేస్తున్నారు ఇందులో భారతదేశంలో వున్న అన్నరకాల వస్తు ప్రదర్శనశాలలకు సంబంధించిన సర్వసమాచారం ఉండగలదు- ఇప్పటికప్పుడే 170 మ్యూజియములు తమకు సంబంధించిన సమాచారాన్ని తెలియ పరిచాయి.

ప్రభుత్వ బకాయాల వసూలు

ఆంధ్ర ప్రదేశ్ కిసాన్ సభ కార్యదర్శి సూచన

హైదరాబాద్, అక్టో 16

ఆంధ్రప్రదేశ్ కిసాన్ సభ కార్యదర్శి వై- వి- కృష్ణారావు ఒక ప్రకటనలో 1362 ఫసలీనుండి పేరుకొనివున్నారు- 16కోట్ల భూమి శిస్తు, వ్యవసాయ అప్పులు, సర్ చార్జీల బకాయాల వసూలుకు రాష్ట్రప్రభుత్వం ఉపక్రమించే ముందు ఈ దిగువ అంశాల దృష్టిలోనికి తీసుకోవాలని కోరారు-

[1] పంటలు కోతకయిన తరువాత బకాయాల వసూలుకు పూనుకోవాలి- [2] వీనివసూలులో ఏక విధానాన్ని అనుసరించాలి [3] బలప్రయోగం చేయరాదు [4] రు- 10 కన్నా తక్కువశిస్తు చెల్లించేవారి బకాయాలు కొట్టివేయాలి-

ఇండో- పాక్ ఆర్థిక చర్చలు

నిన్నటి సమావేశంలో ఎజెండా నిర్ణయం

కరాచి, అక్టోబర్ 16

ఇండియా-పాకిస్తాన్ ఆర్థిక వివాదాలపై నిన్న నాలుగు గంటలసేపు ఉభయదేశాలఅధికారులు చర్చించారు

గత 12 సంవత్సరాలనుండి అవరిష్కృతంగా ఉభయదేశాల మధ్య నిలచి ఉన్న ఆర్థిక వివాదాలపై ఈ చర్చ మరికొన్నిరోజులు జరుగుతుంది. నిన్నటి సమావేశంలో ఎజెండా నిర్ణయించడమైనది. కరాచీలోని ఇండియన్ హైకమీషన్ కౌన్సిలర్ అశోక మెహతాగారూ పరిశీలకునిగా ఈ చర్చలో పాల్గొన్నారు- పాకిస్తాన్ ప్రతినిధి వర్గానికి హెచ్. వి. మజీద్ నాయకత్వం వహించారు-

.....

బేగంబజారు గురువర్ సంకీర్తన మండల్ ఆధ్వర్యంలో 17వ తేది రాత్రి తొమ్మిదిగంటలకు నవాతవధర్మ సభ భజనంలో సంగీతసభ జరుగుతుంది. దీనికి పండిత్ శ్యామసుందర్ అధ్యక్షత వహిస్తారు. మధుసూదన్ భాయ్ అంబా ప్రసాద్ ఎం. ఎ. రాఫ్ శ్రీమతి ప్రభాకాళే పాల్గొంటారు.

చైనాకు దురాక్రమణ కాంక్ష ఉన్నది

టిబెట్‌పై చర్య అందుకు చెందిన పథకంలో భాగమే అని గ్యాలోధొండప్

న్యూయార్క్, అక్టోబర్ 16

"టిబెటుపై కమ్యూనిస్టు చైనా గైకొన్న చర్యల వెనుక సైనికోద్దేశాలున్నాయి. చైనా కమ్యూనిస్టులు భారత దేశము బర్మా, భూటాన్, నేపాల్‌ల మీద దాడి చేసే ప్రయత్నాల మీదనే ఉన్నారు" అని దలైలామా సోదరుడు గ్యాలోధొండప్ నిన్న ఒకవిందుసందర్భంగా విలేఖరులకు చెప్పారు.

ఈ సందర్భంలోనే అతడు ఐక్యరాజ్యసమితి టిబెటన్ ప్రజలకు ఏ మయినాలాభం చేకూర్చగలదని తాను భావించడం లేదన్నారు. టిబెట్ సమస్యను ఐక్యరాజ్య సమితి ముందుకు తేవడానికి మలయా - ఐరిష్ ప్రభుత్వాలు తీసుకున్న కర్తవ్యాన్ని గ్యాలోధొండప్ అభినందించారు.

దలైలామాకు, ఆయన కుటుంబానికి, 20 వేల మంది టిబెటన్ శరణార్థులకు ఇండియా శరణుకల్పించినందుకాయన ఇండియాకు కూడా అభినందనలు తెలిపారు. దలైలామాను ఇండియా అంతరాంతరాల్లో బలపరుస్తున్నదని తనకు తెలుసునన్నారు.

ఐక్యరాజ్యసమితిలో టిబెటుపయి చర్చ జరుగరాదని భారత ప్రతినిధి వర్గం అధికారిక స్థాయిలో భావిస్తున్నది- అయితే ఆ ప్రతినిధులందరూ తమవట్ల సానుభూతికలిగి ఉన్నవారే. ఏదయినా తెరచాటు సమాలోచనలు ప్రయత్నాలు జరిగితే వారు తనను బలపరుస్తారని కూడా గ్యాలోధొండప్ ఆశించారు-

ఐక్యరాజ్య సమితిలో టిబెటు సమస్యపట్ల సానుభూతినివంతరించడానికి ఇక్కడికి వచ్చిన గ్యాలోధొండప్ సమితి కార్యదర్శి ప్రధాని హామర్ షెల్డ్‌ను, అమెరికా ప్రతినిధి వర్గ నాయకుడు హెన్రీ కాబట్ లాడ్జ్‌నుకలిశారు. ఒక వేళ రష్యా ప్రతినిధివర్గం తనను కలియ నిరాకరిస్తేయేమోతప్ప లేకుంటే వారిని కూడా కలుస్తానన్నారు-

.....

సూరత్ పట్టణంనుండి బాలిక అపహరణ

పోలీసులచే తిరిగి తల్లితండ్రులకు అప్పగింత

సూరత్, అక్టో 16

సూరత్ పట్టణం నుండి అపహరింపబడిన 6 సంవత్సరాల బాలికను పోలీసులు తిరిగితల్లిదండ్రులకుఅప్పజెప్పారు ఈబాలికను అపహరించినవారు 5 వేల రూపాయలు చెల్లించిన బాలికను అప్పగించగలమని డిమాండు చేశారట తల్లిదండ్రుల నుండి-

ఈపిల్ల పాతకాలంనుండి వస్తుండగా కొందరు వారులోవచ్చి ఎత్తుకొనివెళ్ళి తర్వాత ఫోను లో తల్లిదండ్రులతో మాట్లాడి. 6 వేలు డిమాండుచేశారు.

పోలీసులు ఈ సందర్భంగా నలుగురిని తమకస్టడీలోకి తీసుకొన్నారు.

వాటాదార్లకు కంపెనీ లాభాల్లో యిచ్చే భాగం

ముందే పన్ను మొత్తం కోత

న్యూఢిల్లీ, అక్టో 16

1959వ సంవత్సరపు ఆర్థిక చట్టం కంపెనీ పన్నుల విధాన పథకంలో ప్రవేశపెట్టిన మార్పుల ఫలితంగా భారత ప్రభుత్వానికి, లేదా రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియాకూ తప్పతక్కిన ప్రతి వాటా దారుకూ పంచిపెట్టే డివిడెండు మొత్తంపై చెల్లించవలసిన పన్నును ముందుగానే తగ్గించి ఆ పన్ను మొత్తాన్ని ప్రభుత్వానికి చెల్లించాలని కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖలో ఆదాయపుశాఖ పత్రికాప్రకటనలో తెలియజేసింది.

అందులో యింకా యిలా వుంది: 1960-61 పన్ను మదింపు సంవత్సరంతో కలిసివచ్చే ఎక్కౌంటింగు సంవత్సరంలోనూ, అంటే 1959 ఏప్రిల్ 1 తరువాత ఆఖరయ్యే ఎక్కౌంటింగు సంవత్సరం లోనూ, ఆ తరువాతి సంవత్సరాలలోనూ కంపెనీలు శాశ్వాలికంగా అయితేనేం,నికరంగా నయితేనేం పంచిపెట్టే అన్ని డివిడెండ్లకూ ఈనిబంధన వర్తిస్తుంది.

ఇలా పన్ను మొత్తం తగ్గించడానికి, దానిని ప్రభుత్వానికి చెల్లించడానికి పద్ధతిని 1959 ఆగస్టు 21వ తేదీ నాడు కేంద్ర రెవిన్యూబోర్డు ప్రకటన నెంబరు ఎస్- ఓ. 1850 [ఐ, టి-]లో తెలియజేశారు- దీనిని 1959 ఆగస్టు 23వ నాడు భారత ప్రభుత్వఅసాధారణ గెజిట్ రెండవ భాగములో మూడవ సెక్షనులో సబ్‌సెక్షను [2] లో కూడా ప్రచురించారు.

డివిడెండ్లపైపన్ను మొత్తాలతగ్గించి, పన్ను చెల్లింపు పద్ధతాన్ని, మినహాయింపు సర్టిఫికేటును తీసుకొనే పద్ధతిని వివరిస్తూ స్థూలంగా అందరికీ తెలియజేసే నిమిత్తం కేంద్ర రెవిన్యూ బోర్డు యిప్పుడొక ఉత్తరువును జారీ చేసింది. ఈ ఉత్తరువు ప్రతులను అన్ని వాణిజ్యమండలులకూ, యితర సంస్థలకూ పంపారు- ఈ పద్ధతికి సంబంధించిన వివరాలు తెలుసుకొనగోరేవారు దగ్గరలోవున్న ఇన్‌కంటాక్సు ఆఫీసుకు వెళ్ళి తెలుసుకోవచ్చును.

జాంజిబార్ నుంచి లవంగాల పంటదారుల ప్రతినిధివర్గం

న్యూఢిల్లీ, అక్టో 16

జాంజిబార్ నుంచి ఇక్కడికి వచ్చిన లవంగపు పంటదారుల ప్రతినిధివర్గము వారు వాణిజ్యమంత్రి శ్రీ విశ్వానందకమంగోను సందర్శించి సంభాషణలు జరిపారు- ఇండియా, జాంజిబార్‌ల మధ్య వ్యాపారాభివృద్ధికి తీసుకోవలసిన చర్యలమగురించి చర్చించారు వీరు భారత వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ ప్రతినిధులతో కూడా చర్చలు జరిపారు. భారతదేశం జాంజిబార్ నుంచి లవంగాలను దిగుమతి చేసుకుంటూ అక్కడకు బట్టలు, గోనెలు, ఉల్లిపాయలు, ఎండించిన పండ్లు ఎగుమతి చేస్తున్నది.

ఇండో - పాక్ ల మధ్య జలఒప్పందం?

అక్టోబర్ 20 నుండి వాషింగ్టన్‌లో సంప్రదింపులు

బొంబాయి, అక్టో 16

కేంద్ర ఇరిగేషన్ విద్యుచ్ఛక్తి మంత్రాంగ అడిషనల్ కార్యదర్శి ఎన్-డి- గులాటి వాషింగ్‌టన్‌లో జరుగు కాలువ నీటివివాదపు చర్చలలో భారత ప్రతినిధివర్గానికి నాయకత్వం వహించుటకు లండన్ వెళ్ళారు- అక్టోబర్ 20 నుండి కాలువ నీటి వివాదంపైప్రపంచబ్యాంకు ఇండియా-పాకిస్తాన్‌లమధ్య త్రైపాక్షిక చర్చలు జరుగుతవి- ఈ ప్రతినిధివర్గంలో గల మరొక సభ్యుడు కె.కె- మల్హోత్రా గూడా ఇదే విమానంలో లండన్ మీదుగా వాషింగ్‌టన్ వెళ్ళారు- కొన్ని నెలలపాటు బహుశః ఈ సంప్రదింపులు జరుగగలవని వీని అంతంలో ఉభయదేశాల ఒక జల ఒప్పందాన్ని చేసుకొనడం సంభవమని చెప్పబడుతున్నది- 12 సంవత్సరాలుగా కొనసాగుతున్న సింధు జలాల సమస్య ఒక కొలికికి రాగల అవకాశాలు ఇప్పుడు పూర్వంకన్నా హెచ్చుగా కన్పిస్తున్నాయి-

—...

ఉత్తమ ముద్రణ, మేలురకం నమూనాల తయారీ

పోటీకి ఆఖరుతేదీ అక్టోబరు 20

న్యూఢిల్లీ, అక్టోబర్ 16

ఉత్తమ ముద్రణ, గ్రంథాల నమూనాల బహుమతుల 5వ పోటీని కేంద్ర రేడియో సమాచార మంత్రిత్వశాఖ 1959 నవంబరు నెలాఖరుకు నిర్వహించనున్నది. ఈపోటీకి ప్రచురణ కర్తలు, ముద్రాపకులు, వ్యాపార గృహాలూ, ప్రకటన సంస్థలు, ప్రకటనల ఏజెన్సీలు, కమర్షియల్ ఆర్టు స్టూడియోలకు ఆహ్వానాలు పంపారు. పోటీకి పంపేవాటిని యీ క్రింది చిరునామాకు యీ అక్టోబర్ 20వ తేదీలోగా పంపాలి:- ప్రొడక్షన్ మేనేజరు, అడ్వర్‌టైజింగు, దృశ్యప్రచార శాఖ డైరెక్టరు కార్యాలయం, కేంద్ర రేడియో సమాచార మంత్రిత్వశాఖ, బి బ్లాకు, కర్జన్‌రోడ్, న్యూఢిల్లీ-1.

ఈపోటీకి పంపే గ్రంథాల నమూనాలు భారతదేశంలోనే తయారయి వుండాలనీ, వాటికి సంబంధించిన ముద్రణకూడా భారతదేశంలోనే జరిగి వుండాలన్నదిఒకముఖ్యమైన నిబంధన. 25 రకాలకు బహుమతులు యిస్తారు. కాగితం, తగరపు రేకు, అల్యూమినియంలమీద రకరకాలుగా ముద్రించి నవికూడ పంపవచ్చును. బహుమతులు యిచ్చిన తర్వాత కొన్ని వస్తువులను ఎంచి వాటిని ఢిల్లీలో ప్రదర్శిస్తారు.

జాతీయ వైద్య విద్యా పరిషత్తు స్థాపన

భారత ప్రభుత్వం యోచిస్తున్నదని శ్రీడి.వి-కర్మార్కర్ వెల్లడి

కొత్తఢిల్లీ, అక్టో 16

భారతదేశంలో నేషనల్ మెడికల్ ఎకాడెమీ [జాతీయవైద్య విద్యా పరిషత్తు]ను స్థాపించే విషయమై భారత ప్రభుత్వంలోతీవ్రంగా యోచిస్తున్నదనీ, అయితే యిందుకు సంబంధించిన వారందరితో సంప్రదింపులు జరుగవలసి వున్నందున వస్తుతాకికి వాయిదా వెయ్యబడిందనీ కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి-వి- కర్మార్కర్ యిక్కడ మెడికల్ ఫోరమ్ ఆధ్వర్యాన డాక్టర్ ఎస్. ఎ. పురాంద రే ప్రసంగాన్ని ప్రారంభిస్తూ తెలియజేశారు.

డాక్టర్ పురాందరే ప్రసూతి విజ్ఞానం పురోగతి అనే విషయంపై ప్రసంగిస్తూ గ్రామసీమలలో ప్రసూతి సౌకర్యాలను పెంపొందించవలసిన ఆవశ్యకతనుగురించి నొక్కి వక్కాణించారు. భారత దేశంలో ప్రసూతి వైద్యులు కడు నిపుణులనీ, విదేశాలలోనివారికి ఎంత మాత్రం తీసిపోరని ఆయన అన్నారు.

రెండు విమానాల ప్రేలుడు

12మంది వైమానిక సిబ్బందిమృతి

హార్డిస్‌ఎల్గిన్, అక్టో 16

బి 52 స్ట్రాటో ఫోర్టు రెస్ జెట్ బాంబరు మరియు కెసి 135 స్ట్రాటో టాంకర్ వాయుమధ్యలోనే ప్రేలుడుకు గురియయి మంటలతో కూలిపడినవి. జెట్ బాంబరులో అణ్వాయుధం ఒకటి కలదని దీనిలో 8 మంది వైమానిక సిబ్బంది, టాంకరులో నల్గురు సిబ్బంది ఉన్నారని తెలుస్తున్నది-

భారత దేశంలో టోకు ధరల సూచికాసంఖ్య

1959 సెప్టెంబరు 26 తో ఆఖరైనవారానికి సమీక్ష

న్యూఢిల్లీ, అక్టో 16

1959 సెప్టెంబరు 26 తో ఆఖరైనవారంలో అధికార టోకు ధరల సూచికాసంఖ్య-1953 మార్చిలో ఆఖరైన సంవత్సరంలో 100 అనుకుంటే- అంతకుముందువారం వాటి సూచికా సంఖ్య నూటికి 0.5 వంతులు పెరిగి 217.9 పాయింట్లయిందని భారత ప్రభుత్వ ఆర్థిక సలహాదారు కార్యాలయం ఒక పత్రికా ప్రకటనలో తెలియచేసింది- గత నెల అదే వారంనాటి సూచికా సంఖ్యకంటే యిది1-1 వంతులూ, నిరుడు అదే వారంనాటి సూచికా సంఖ్యకంటే 1.6 వంతులూ ఎక్కువ-1959 సెప్టెంబరు నెలకు సగటు సూచికా సంఖ్య 117-1 పాయింట్లు. అంతకుముందు నెలలోకూడా యిది యింతే వుంది- అయితే నిరుడు సెప్టెంబరునాటిసగటు సూచికాసంఖ్య 116.5 పాయింట్లకంటె యిది ఎక్కువ.

ఆహార పదార్థాల సూచికా సంఖ్య సమీక్షాకాలంలో నూటికి0.8వంతులు పెరిగి 121.9 పాయింట్లయింది- ఢిల్లీలో గుడ్లధర నూటికి10వంతులూ ఉల్లిపాయల ధర నూటికి 9వంతులూ కలకత్తాలో పసుపు ధర నూటికి 7 వంతులూ, లవంగాల ధర నూటికి 6 వంతులూ, అరటిపళ్ళు, ఏలకాయల ధర నూటికి 5 వంతులూ జొన్నలూ, శనగలూ, పాలధర నూటికి 4 వంతులూ, కాగ్లీ, కందులూ, మినుగులూ, పెసలూ, బంగాళాదుంపలు నూటికి మూడేసి వంతులూ, గోధుమ, మొక్కజొన్న, నెయ్యి, వేరుశనగ నూనె, నువ్వుల నూనె, ఆవనూనె నూటికి ఒక్కొక్క వంతూ పెరిగాయి. కాంటాయ్‌లో లియ్యంధర నూటికి 11 వంతులూ, బొంబాయిలో గ్రుడ్ల ధరలు నూటికి 7 వంతులూ, స్వదేశీ వాడకపు తేయాకుధరలు నూటికి 6 వంతులూ, చేపలు, నల్లమిరియాల ధరలు నూటికి 5 వంతులూ, నారింజ ధరలు నూటికి నాలుగువంతులూ, జీడి పప్పూ, కాఫీ ధరలు నూటికి ఒక్కొక్క వంతూ కొవ్వున తగ్గాయి.

ముడి పొగాకుధర నూటికి 1వంతు పెరగడం వల్ల పొగాకు సూచికా సంఖ్య నూటికి 0.5 వంతులు పెరిగి 98.7 పాయింట్లయింది.

ఇంధనాలూ, విద్యుత్తు, దీపాలూ, కందెనతైలాలధరలసూచికాసంఖ్యలో మార్పులేదు. 116.1 పాయింట్లే- అముదంధర నూటికి 1 వంతు పెరిగింది.

ముడి చర్మాలూ, ముడ

వాణిజ్యవ్యాపారాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
మర్చంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్ హైదరాబాద్
ఫోన్ నం. 4412.

హైదరాబాద్, అక్టో 16

పల్లా ఒక్కటి 120 శేర్లు

దొడ్డు బియ్యం	62-0-0	65-0-0
సె. బియ్యం	64-0-0	67-0-0
బాసుమతి బియ్యం	74-0-0	77-0-0
కొత్త పాంబాట్లు	72-0-0	76-0-0
మాశలు	40-0-0	52-0-0
వరంగల్ పాంబాట్లు	75-0-0	80-0-0
శనగలు పెద్దవి	60-0-0	64-0-0
శనగలు చిన్నవి	52-0-0	55-0-0
నువ్వులు	58-0-0	58-8-0
సెనగలు	45-0-0	46-0-0
బెల్లం	60-0-0	75-0-0
పెసర్లు కొ॥	52-0-0	56-0-0
తెల్లజొన్నలు	51-8-0	54-0-0
పచ్చజొన్నలు	87-8-0	89-0-0
మిరపకాయలు	280-0-0	300-0-0
పసుపు	120-0-0	125-0-0
ఉల్లిగడ్డ కొ॥	22-0-0	32-8-0
చింతపండు కొ॥	180-0-0	200-0-0
నల్ల పులవలు	29-0-0	30-0-0
తెల్ల నువ్వులు	95-0-0	105-0-0
బోధన్ చక్కెర	[సంచిలో॥]	
పెద్ద కందిపప్పు	90-0-0	92-0-0
చిన్నకందిపప్పు	78-0-0	82-0-0
సెనగ పప్పు	53-0-0	56-0-0
పెసరపప్పు	75-0-0	76-0-0
మినుపపప్పు	75-0-0	78-0-0
అముదాలు	65-0-0	66-0-0
కంకపిండి	70-0-0	71-0-0
ఇలాతికాయ చిన్న	44-0-0	55-0-0
యెర్ర నువ్వులు		
యెర్రబొబ్బర్లు		

గ్రామ వార్తలు

ఆరెపల్లి ఆర్య సమాజము ఎన్నికలు

వరంగల్, అక్టో 16

ఇక్కడ ఆర్యసమాజమందిరములో సర్వసభ్యులు సమావేశమై వి. సూర్యనారాయణ ఆర్య గారి అధ్యక్షతన ఈ క్రింది విధముగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

అధ్యక్షుడు: బొమ్మగాని వీరమల్లు
ఉపాధ్యక్షుడు: సిందె నర్సింగరావు, కార్యదర్శి. కె—వైకుంఠమూర్తి, ఉపకార్యదర్శి: బి—కృష్ణదేవ్. కోశాధ్యక్షుడు శాంతివాడ వీరప్రకాశ్, కోశాధికారి: బుద్ధె రామచంద్రం. పుస్తకాల విభాగం: కె—నర్సయ్య— కార్యవర్గము కందగట్ల నర్సయ్య, యస్. ఆర్మన్ ఆర్య. జి—రాజయ్య, వి—వీరస్వామి, బి—రామయ్య-

నల్లగొండకు గూడా భూకంపపు తాకిడి

నల్లగొండ, అక్టో 16

12 వ తేదీ రాత్రి నల్లగొండపట్టణ ప్రజలుగూడా భూకంపపు తాకిడిని స్వల్పంగా అనుభవించారు.

12 శేర్ల మణుగు

అల్లం	7-0-0 8-0-0
యెల్లిగడ్డ	10-0-0 11-0-0
పల్కునూనె	17-0-0 17-8-0
అలుగడ్డలు	

ఈ ప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము- గిట్టిన సరుకులు పంపవచ్చును తెప్పించుకోవచ్చును

గోరిల స్థలంలో పెట్రోలు బంకు నిర్మాణం

[స్వ. వి.]

ఖమ్మం, అక్టో 16

ఇక్కడ మహమ్మదీయులకు సంబంధించిన పురాతన గోరీల ప్రదేశం వున్నది. కొందరు పరులకు గురై దురుపయోగపడుతున్నది. ఈ కారణంగా ఇక్కడి మహమ్మదీయవర్గాల వారు తీవ్రమైన అసంతృప్తికి లోనై వున్నారు. పట్టణం పడమట వున్న "దుర్గాసాహెబ్" ముజావర్ ఈ ప్రదేశాన్ని తన ప్రయోజనం నిమిత్త ఇతరులకు పెట్రోలు బంకు నిర్మించుకొనుటకు అద్దెకు యిచ్చినట్లు తెలుస్తున్నది. స్థానిక మున్సిపాలిటీ వారు ఈ నిర్మాణానికి పర్మిషన్ కూడా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ వార్త తెలిసిన ఖమ్మం, వరంగల్ జిల్లాల ముస్లిం ఎండోమెంటు బోర్డు ఇన్‌స్పెక్టరు మరియు ఖమ్మం జిల్లాఎండోమెంటు అధ్యక్షులు ఇద్దరూ పరిశీలించి ఆంధ్రప్రదేశ్ ఎండోమెంటు బోర్డు వారికి వ్రాసినట్లు తెలిసింది. ఆంధ్రప్రదేశ్ ఎండోమెంటు బోర్డు వారు, జిల్లా కలెక్టరుకు, మున్సిపాలిటీ వారికి ఆర్డరును రద్దుపరుస్తున్నట్లుగా ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తున్నది

ప్రభుత్వం కార్డులో కూడా ఈ ప్రదేశం పూర్వం నుంచీ మహమ్మదీయుల గోరీలకు చెందినట్లు ఋజువైంది.

పెట్రోలు బంకు నిర్మాణం నిలిపివేయబడింది.

విజయ దశమి మహోత్సవము

పెద్దఉప్పల, అక్టో 16

11-10-59 ఆదివారము నాడు పెద్దఉప్పల గ్రామములో భారత పాఠశాల ఆధ్వర్యమున ఉదయము గం॥ 10 లకు పురజనులు గుమిగూడి జయజయ ధ్వనులచే శ్రీ యస్. రామయ్యగారి చ్యారా ఓంకారాంకిత ధ్వజారోహణ మహోత్సవమును జరుపుకొనిరి. సాయంత్రము 5 గంటలకు గ్రామజన సమూహము పెద్ద సంఖ్యలో పాల్గొని వైదిక గీత భజనలచే జయజయ ధ్వనులు పలుపుచు ఓంకారాంకిత ధ్వజమును ఊరేగించిరి. తదుపరి శ్రీగిరిఆగమయ్య యస్. రామయ్యగారలు గ్రామోన్నతి గురించి ఉపన్యసించిరి. పంచాయతీ బోర్డు సెక్రటరీ బి. శంకరయ్యగారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిరి.

కర్నూల్ జిల్లా దేవాలయముల ధర్మకర్తల ద్వితీయ మహాసభ

పెరవల్లి, అక్టో 16

శ్రీ సేపూరి యల్లమందయ్యగారు యిలా వ్రాయుచున్నారు:

కర్నూలు జిల్లా దేవాలయముల ధర్మకర్తల ద్వితీయ మహాసభ అక్టోబరు ఆఖరు వారమున శ్రీశైల క్షేత్రమున జరుగును. ధర్మాదాయముల మంత్రి గౌ॥ శ్రీ ఎ. భగవంతరావుగారు కార్మికమంత్రి గౌ॥ శ్రీ డి. సంజీవయ్యగారు దేవాలయముల కమీషనరు, శ్రీ పైడిలక్ష్మయ్యగారు, తదితర అధికారులు, దేవాలయాల కీణగతులు, పట్టాల చట్టం వల్ల గలుగు అన్యాయాలు, అర్చకులు లేని దురంతరాలు మున్నగు వాటి గమనించి రక్షణలు కలుగజేయుటకు అరుదెంచెదరు ధర్మకర్తలెల్లరు తప్పక రావలెనని కోరుచున్నాము.

.....

ఊటూరు ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం

ఊటూరు, అక్టో 16

ఈమధ్య డి. బొందయ్యగారి అధ్యక్షతన పై సంఘం చతుర్థ మహాసభ జరుపబడినది-

ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం ఇది:

డి. బొందయ్య అధ్యక్షులు ఊటూరు, కె— రామయ్య ఉపాధ్యక్షులు వీణవంక, జి- మల్లయ్య కార్యదర్శి ఊటూర్, కె- వారాయణ కోశాధికారి ఊటూర్.

సభ్యులు: కత్రెపల్లి రయ్య గంగారం, సర్గెరామయ్య జంగం పల్లి, కొంటకొండయ్య లక్ష్మీపురం. గోపు రామయ్య రంగంపల్లి, గోవింద మల్లయ్య జగ్గయపల్లి-

వ్యాపారక మెటి: తంకల నర్సయ్య వీణవంక, గోపు మల్లయ్య జగ్గయ్యపల్లి.

——

కనగర్తిలో పోస్టాఫీసు కొరత

కనగర్తి, అక్టో 16

జిల్లా కరీంనగరము తాలూకా సిరిసిల్ల కనగర్తి గ్రామములో పోస్టు ఆఫీసు లేనందున గ్రామప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. యీ గ్రామములో వ్యాపారస్తులు అధికముగా కలరు. పోస్టాఫీసు లేకపోవుట వారి వ్యాపారముకు అసౌకర్యముగా ఉన్నది- ఉత్తరాలు, వార్తా పత్రికలు చేరుటలో చాలా ఆలస్యము జరుగుచున్నది.

బెజ్జంకి చేనేత సహకార సంఘం

బెజ్జంకి, అక్టో 16

బెజ్జంకి చేనేత సహకార సంఘం పదకొండవ వార్షిక సర్వసభ్య సమావేశము ఈమధ్య జరిగినది- నూతన కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవటంజరిగింది.

సమావేశములో శ్రీ కార్యదర్శి బిల్ల నర్సయ్య నివేదిక చదివి వినిపించారు. లెక్కల పట్టికలు శ్రీ విశంకరయ్య అకౌంటెంటుగారు చదివారు- నూతన సంవత్సరంకొరకు బడ్జెటు ఆమోదించబడింది.

ఈ సమావేశంలో శ్రీ ఇనస్పెక్టర్ సహకార కరీంనగరం, శ్రీ బి. రాములు వెనుకబడిన తరగతుల సంఘాధ్యక్షులు కరీంనగర్, శ్రీ బి. రాజారామ్ [ఎం-ఎల్-ఏ] కరీంనగరం, శ్రీ డి. బాలయ్య ఉన్నిపారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కరీంనగరం, శ్రీ ఆర్-నర్సయ్య సర్పంచ్ [గ్రామ పంచాయత్ కమిటి బెజ్జంకి గారలు పాల్గొనిరి- వీరుచేనేతనుగూర్చి ఉపన్యసించిరి. సంఘ సభ్యులు సుమారు 300 మంది హాజరయిరి-

ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం ఈవిధంగా కలదు:

అధ్యక్షులు దీకొండ భూమయ్య, ఉపాధ్యక్షులు వెంగల హన్మయ్య, కోశాధికారి కొండ్ల నారాయణ, కార్యదర్శి బిల్ల నర్సయ్య. సభ్యులు: పాము పీంయ్య పులి లక్ష్మయ్య, గోవిందు వెంకటయ్య. గోవిందురాజేశం మామిడాల వెంకటనర్సయ్య, కొక్కుల నర్సయ్య, సామం దుర్గయ్య.

——

ఖమ్మం డివిజన్ డిప్యూటీ కలక్టర్‌కు వీడ్కోలు

శ్రీ మొహియొద్దీన్ అలి సేవలప్రశంస

(స్వ. వి.)

ఖమ్మం, అక్టోబర్ 16

ఇటీవల ఖమ్మం డివిజన్ డిప్యూటీ కలక్టరు శ్రీ మొహియుద్దీన్ అలీగారి ట్రాన్స్‌ఫర్ సందర్భంగా ఖమ్మం తాలూకా రైతులపక్షంగా వీడ్కోలు సన్మానం జరుపబడింది- సన్మానసభకు సమావేశకర్త తాలూకా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్యగారు అధ్యక్షత వహించారు.

శ్రీ మొహియుద్దీన్ అలీగారు అనతి కాలంలోనే తాలూకా ప్రజల ముఖ్యంగా రైతుసోదరుల హార్దికాభిమానాన్ని తమ సుశీల, నిష్పాక్షిక, అవ్యాజ ప్రేమాభిమానాలద్వారా చూరగొనగలిగారని అధికారిగా మాత్రమే కాకుండా న్యాయమూర్తిగా తనకర్తవ్యాన్ని నియమబద్ధంగా సర్వజనాదరణీయంగా నిర్వహించారని పలువురు శ్లాఘించారు.

జిల్లా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ హీరాలాల్ మోరియా మాట్లాడుతూ పురోగమనోన్ముఖమైన నేటి ప్లానింగు యుగంలో అధికారులు ప్రజాప్రతినిధులుగానే వ్యవహరించాలని పుందని, ప్రజాభ్యుదయ కార్యక్రమాల్లో, వారి సమన్వయలో సన్నిహిత సంబంధాన్ని ఏర్పరచుకొని, వారి కోరికల్ని ప్రణాళికాబద్ధంచేసి సుఖజీవనం గడుపుకోగలిగేందుకు తగిన సహకారాన్ని ఇవ్వాలనీ, అధికారి తనయావత్తు అధికారాన్ని ప్రజాశ్రేయస్సుకు వినియోగిస్తే, ఆ మేలు పొందిన ప్రజలు యేనాటికీ ఆ అధికారిని విస్మరించరనీ పూర్వం 'జహీర్ అహ్మద్' అను అధికారి సౌజన్యం పేరిట ఖమ్మంలో 'జహీర్ పూర్' అనే ఒక వీధి ఇప్పటికీ పిలువబడుతుందనీ అన్నారు-

శ్రీ మోరియా, శ్రీ మొహియొద్దీన్ అలీగారి గుణసంపదను ప్రస్తావిస్తూ ఇంకా ఇలాఅన్నారు. అనతికాలంలో ప్రజల సంపూర్ణాభిమానాన్ని చూరగొన్న శ్రీ మొహియొద్దీన్ అలీగారు తమకున్న స్వల్పావధిలో యావత్సాధ్యమ్ జనమన్నలని పొందగలిగారు అలాంటి ఆప్తులు మనల్ని వదిలి వెళ్ళడం విచారకరమే అయినా, ఉద్యోగరీత్యావున్నవారి బాధ్యతలను పురస్కరించుకొని వారికి సంతోషపూర్వం వీడ్కోలివ్వడం జరుగుతున్నది. తప్పక మా శుభాకాంక్షలు ఎల్లప్పుడూ వారి పట్ల వుంటయన్నారు.

ఖమ్మం మునిసిపాలిటీ చైర్మన్ శ్రీ గెల్లా శేషగిరావు మాట్లాడుతూ "ఉన్నత పదవిలో అధికారిగా వుండి ప్రజలతో అతి సన్నిహితులై ఆప్యాయమును ప్రదర్శిస్తూ బహు నేర్పుతో ఓర్పుతో అనతికాలంలో అందరిమన్ననలు బడసిన శ్రీ మొహియుద్దీన్ గారు అభినందనీయులనీ ఈ పదవిలో కూడా స్వల్పాను భవంలో విశేష దక్షతను సంపాదించారనీ" అన్నారు-

శ్రీ శాఖమూరి సూర్యప్రకాశరావు మాట్లాడుతూ "డిప్యూటీ కలెక్టరు"లకు ఇంతకు క్రితం "జ్యూడిషియల్ పవర్" లేకున్నా ప్రస్తుతం ఆ అధికారం కూడా ఒసగబడిందనీ, ఈ అధికారాన్ని పురస్కరించుకొని శ్రీ మొహియుద్దీన్ గారు తమకు ఎక్కువ ప్రవేశంలేకున్నా అన్నికేసుల పట్ల సమర్థవంతమయిన తీర్పునిచ్చారనీ అది వారి పరిపాలనా సంబంధమయిన ప్రత్యేక ఉపజ్ఞ అనీఅన్నారు-

జిల్లా కాంగ్రెసు అర్గనైజర్ శ్రీ కోట పున్నయ్యమాట్లాడుతూ ప్రజాధికారమే ప్రభుత్వయంత్రాంగంలో వుంటుంది కాబట్టి అధికారి తనకు సంక్రమించిన అధికారాన్ని ప్లానింగు పట్ల, ప్రజలపట్ల, అభివృద్ధిపట్ల వినియోగించాలనీ, ఆ ప్రయత్నంతో హృదయపూర్వకంగా ఇంతవరకూ శ్రీ మొహియుద్దీన్ అలీ గారు తమవిధ్యుక్త ధర్మాన్ని నెరవేర్చారనీ, వారెక్కడ ఉన్నా మమ్ములను విస్మరించవద్దనీ అభ్యర్థిస్తున్నామనీ అన్నారు-

సభాధ్యక్షులు శ్రీ వెల్లంపల్లి రామచంద్రయ్య గారు తమ అధ్యక్షోపన్యాసములో అధికారులు రావడం మరో ప్రదేశానికి వెళ్ళిపోవడం సహజమైన విషయమనీ కాని ప్రజామన్ననలకు పాత్రుడయిన అధికారివెళ్ళడంకొంత బాధాకరమయిన విషయంగా పరిణమిస్తుందనీ, ఈరోజుకెందిన ఒకడిప్యూటీ కలెక్టరు శ్రీ మొహియుద్దీన్ గారి పౌరీత్యాలు ప్రజలమయిన మనపట్ల వున్న వారివారికిఉన్న సన్నిహితత్వం మరపురానిది- వారు యే ప్రదేశంలో ఉన్నా మా ప్రేమాభిమానాల్ని వెంట ఉంచుకోవలసిందని మనవి చేస్తున్నానని అన్నారు.

నగర వార్తలు

విద్యార్థుల సెల్ఫ్ గవర్నమెంటు దినము

15 అక్టోబర్ 1959; నేడు ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు సెల్ఫ్ గవర్నమెంటు దినమును మిక్కిలి విజయవంతముగా జరుపగించుకొనిరి. విద్యార్థులలో నలుగురు అధ్యాపకులుగా పనిచేసి, పాఠశాల అధ్యాపక వర్గముయొక్క ప్రశంసలందుకొనిరి. ఈ సందర్భమున ప్రధానోపాధ్యాయులు శ్రీ దుర్గాప్రసాద్ గారు ఎంతో ఉదారమును కనబర్చిరి. అధ్యాపకుల పాత్రను నిర్వహించి ప్రథమ, ద్వితీయులుగా నెగ్గిన వారికి పారితోషికముల ప్రకటించిరి. రాఘవేంద్రరావు XI B విద్యార్థి ప్రథముడుగాను, అహమద్ ఖాన్ XA ద్వితీయుడుగాను నెగ్గినట్లు పరీక్షాధికారులు ప్రకటించిరి- హోటమాఅన్ పాత్రను గయికొని నిర్వహించిన దీప్ సింగ్ అను విద్యార్థియు, అసిస్టెంట్ హెడ్మాస్టరుగా పనిచేసిన వయ్యద్ వహాబ్ అను విద్యార్థియు ప్రశంసలు మన్ననలనందుకొనిరి.

సికింద్రాబాద్ టోకు ధాన్య వ్యాపారస్తుల సంఘం

సికింద్రాబాద్ టోకుధాన్యవ్యాపారస్తుల సంఘ పర్వ సభ్య సమావేశము 5 వ తేదీ రాత్రి జరిగి ఈ దిగువ నూతన కార్యవర్గం ఎన్నుకోబడినది:-

తేలుకుంట రాజయ్య [అధ్యక్షులు] గులాబ్ చంద్ సురానా [ఉపాధ్యక్షులు], మ్యాకల శ్రీనివాస్ [కార్యదర్శి], మురళీధర్ ఇనాని [సహాయ కార్యదర్శి], గవ్వల పెంటయ్య [కోశాధ్యక్షులు] మహమ్మద్ సిద్దిక్ శ్రీవల్లభ్, బాల్‌కిషన్, సత్యనారాయణ్, మహాంకాళి మల్లయ్య, మొగిలి చెన్న మల్లయ్య.

—...

ఆంధ్రప్రదేశ్ మోటారు డ్రైవర్లు వర్కర్ల యూనియన్

హైదరాబాద్, అక్టో 16

ఆంధ్రప్రదేశ్ మోటార్ డ్రైవర్లు మరియు వర్కర్ల యూనియన్ అజ్జార్ ఖుర్షీద్ అధ్యక్షతన సమావేశమై ఈ యూనియన్ తెలంగాణా విభాగపు తొలి మహాసభను నవంబరు రెండవ వారంలో జరుప నిర్ణయించినది. ఈసమావేశంలో డ్రయివర్‌లలో గల నిరుద్యోగం పరిశీలింపబడి తగు సహాయానికై ప్రభుత్వాన్ని అభ్యర్థించడం జరిగింది.

పాపులు వాణిజ్య సంస్థల ముసాయిదా బిల్లు

హైదరాబాద్, అక్టో 16

హైదరాబాద్, మద్రాస్ దుకాణాలు వ్యాపారసంస్థల చట్టాల ఏకీకరణకై రాష్ట్రప్రభుత్వం ఒక ముసాయిదా బిల్లును తయారుచేసినది. ఇది శాసనసభ వచ్చే సమావేశంలో ప్రకటింపబడగలదని తెలుస్తున్నది. దీనిని గెజిటులో ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ పాపు ఉద్యోగుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి ఒక ప్రకటనలో పేర్కొన్నారు-

.....

సుల్తాన్ బజారులోని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయములో

గానసభ 19-10-59 సోమవారం సాయంత్రం 6 నుంచి జరుగుతుంది. గాయకులు: సంగీత విద్వాన్ శ్రీ బి. వి. వెంకటేశన్ అండ్ పార్టీ. 25-10-59 సోమవారం సాయంత్రం 6-30 నుంచి డాక్టరు రావాడ సత్యనారాయణగారు రేడియోఅంటే ఏమిటి? అను అంశంపై ప్రసంగిస్తారు.

లేఖావళి

దక్షిణభారత హిందీ ప్రచారసభ అర్యా!

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడినతర్వాత ఆంధ్ర, హైదరాబాదు రాష్ట్రాలలో వేర్వేరుగా నున్న దక్షిణభారతహిందీ ప్రచారసభ శాఖలు రెండు విలీనము చేయబడి దక్షిణభారత హిందీ ప్రచార సభ - ఆంధ్ర అను పేరుతో ఇది పని చేయుచున్నది ఇంకకుపూర్వం హైదరాబాదు శాఖకు కార్యదర్శిగా పని చేసినవారు ఈ సంస్థకు ప్రాంతీయ కార్యదర్శిగా నియమించబడిరి పూర్వపు హైదరాబాదు సంస్థలోకూడ వీరు వివిధ రకాల తత్వాలను రెచ్చగొట్టి ఊరూరగల ప్రేమీ మండలులు, ప్రచారకమండలులు, విద్యాలయములు మొదలయినవాటిలో కక్షలు ఏర్పడుటకు కారణమయినారని హిందీప్రచారకు అంటున్నారు.

దక్షిణావనిలో దక్షిణ భారత హిందీ ప్రచారసభకు గల పేరు ప్రతిష్ఠలు సువిదితం. అందుచేతనే ఇక్కడ నాలుగు రాష్ట్రప్రభుత్వాలు ఈసంస్థను గుర్తించి దీని పరీక్షలకు తగు ప్రాధాన్యం నొసంగినవి. ఇట్టిగౌరవ సంస్థ ఆంధ్ర ప్రాంతీయ కార్యదర్శి అకారణంగా కార్యకర్తలను బదిలీలు చెయ్యటం; కుల తదితర తత్వాలను రెచ్చగొట్టటం మున్నగు పాశిక పద్ధతులు నవలంబించటం జాతీయ భాషాప్రచారానికి, దేశహిత మహాత్ముని ఆదర్శాలకు అపచారం చేయటమే కాగలదని నా భావన- ఒకవారంరోజుల క్రితము ఈ సంస్థలో జరిగిన ఒక సంఘటనను బోటి కార్యకర్తలు, కేంద్రకార్యదర్శి చూడటంజరిగిందనీతత్ఫలితంగావారిచే నిర్బంధంగా సెలవు పెట్టించ బడిందని తెలుస్తున్నది. ప్రస్తుత కార్యదర్శిస్థానే పనిచేయుటకు రాజమండ్రినుండి మరొకరు పంపబడినారట. గాంధేయసిద్ధాంతాలకు జాతీయ గౌరవాదర్శాలకు వానికెక్కిన ఇట్టిసంస్థల్లో ఉన్నతపదవులలోనున్న పెద్దలు అనైతిక చర్యలకు దిగడంశోచనీయం ఇకముందయినా బాధ్యతగల వ్యక్తుల నియామకాలలో ప్రజాసంస్థలు తగు జాగ్రత్త వహించి వాని గౌరవాన్ని పరిపోషించుకొంటాయని ఆశింపవచ్చునా?

హైదరాబాద్ 16-10-59 } ఇట్లు, వి. నారాయణరావు ఎం. ఏ.

——

మంచినీటి సరఫరా, మురుగు కాల్వల స్కీములు

రాష్ట్రంలోని రెండు ప్రాంతాలకు ఒకే విధానం అవలంబించ రాష్ట్రప్రభుత్వ సంకల్పం

హైదరాబాదు, అక్టో 16

తెలంగాణాలో మున్సిపాలిటీలు నిర్వహించే మంచి నీటి సరఫరా మురుగు కాల్వల పథకాలకై రాష్ట్రప్రభుత్వం 75 శాతం గ్రాంటుగాను మిగతా 25 శాతం అప్పుగాను ఇస్తున్నది. ఆంధ్ర ప్రాంతంలో ఇట్టి స్కీముల కయ్యేఖర్చు మొత్తం అప్పుగానే ఇవ్వబడుతున్నది. ఈ అసమానత్వాన్ని నిర్మూలించుటకై ప్రభుత్వం ఆలోచిస్తున్నదని స్థానిక స్వపరిపాలనా మంత్రి డి. సంజీవయ్య నిన్న పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ అన్నారు.

—...

నైజీరియన్ విద్యార్థులకు భారత రైల్వేలలో తర్ఫీదు

న్యూఢిల్లీ, అక్టో 16

కొంతమంది నైజీరియన్ విద్యార్థులకు సివిల్ మెకానికల్ ఇంజనీరింగుశాఖలలో శిక్షణగరిపే నిమిత్తం తగుసౌకర్యాలు కల్పించడానికి రైల్వే బోర్డు సమ్మతించింది- ఈ విద్యార్థులను నైజీరియన్ రైల్వే కార్పొరేషను ఎంచుకుని భారతదేశానికిపంపుతుంది.

కవిసన్మానము

[స్వ. వి.]

గుంటూరు, అక్టో 16

విద్యాపరిషత్ ఆధ్వర్యమున హిందూకళాశాల హైస్కూలు "సరస్వతీ" సదనంలో వేదాంత పారీణ, ఉభయభాషా ప్రవీణ, కవిశేఖర శ్రీ మన్నికంటి సలువాధళర్మగారికి శ్రీ పరాజయేయులు పంతులు గారి అధ్యక్షతన సన్మానం జరిగింది. ఈ సభకు పలువురు కవిపండితులు, పురప్రముఖులు విచ్చేశారు- వేద ప్రవచనానంతరం సభను ప్రారంభిస్తూ పరిషదధ్యక్షులు "ప్రాణాచార్య" శ్రీమాన్ దివి రంగాచార్యులు గారు కవిశేఖరుల కవితా ప్రాభవాన్ని, సాహిత్యసేవను ప్రశంసించారు-

ఓరియంటల్ ప్రెస్ [తెనాలి]యజమానులు శ్రీ ముదిగొండ సుబ్రహ్మణ్యశర్మ శ్రీ రాజేశ్వరరావుగారలు కవిశేఖరులను పుష్పమాలాలంకృతులను గావించి నూతన వస్త్రములు, శాలువ, నూట పదహార్లను చందన తాంబూలాదులతో సన్మానించారు- విద్యాపరిషత్ కార్యదర్శి శ్రీ జి- విద్యాసాగర్ గారు పరిషత్ తరపున శాలువా సన్మానపత్రమును సమర్పించారు-

"సాహిత్యాచార్య" శ్రీ పిల్లలమర్రి వేంకట హనుమంతరావుగారు విద్యాపరిషత్ ప్రచురించిన కవిగారి జీవితచరిత్రను ఆవిష్కరిస్తూ అందలి విశేషాలను కొన్నింటని పేర్కొని కవిశేఖరుల పాండిత్య ప్రాభవాన్ని, సాహిత్యసేవను అభినందించారు-

తర్వాత గురుపూజ జరిగింది- ఈ కార్యక్రమంలో శ్రీ యతులు "విద్వాన్" పోతరాజు పురుషోత్తమరావు, మహావాది వెంకటరత్నం పి-వి- యల్- వి. ప్రసాదరావు, మారుటూరి పాండురంగారావు, వి- హనుమయ్య, జి విద్యాసాగర్, అబ్బరాజు కృష్ణమూర్తి, వి- యస్- ఆర్-ఆంజనేయులు, నేతి శ్రీరామచంద్రమూర్తి ప్రభృతులు పాల్గొనిరి- గురుపాదుల పాదమునకు గండపెండరము నలంకరించి, వారికీర్తిని కవితాగానం జేసి, "విద్యానాథ" "కవితా మహేశ్వర" అను బిరుదము ను సమర్పించారు.

శ్రీయుతులు కల్లూరి చంద్రమౌళి [మాతృ గౌరవ మాత్యులు] "అమరేంద్ర" మండలపర్తి ఉపేంద్రశర్మ, ఓరుగంటి వేంకటకృష్ణయ్య [కృష్ణభిక్షు] ధనకురవం వేంకటాచార్య, మహావాది వేంకటరత్నం, 'విద్వాన్' అబ్బరాజు లక్ష్మీనరసింహారావుగారలు శర్మగారి కవితా ప్రాభవాన్ని కొనియాడినారు-

6 వ సంయుక్త వారము



వి. శాంతారామ్ వారి

నవరంగ్

దర్శకత్వం: శాంతారామ్
సంగీతం: సి. రామచంద్ర.

ప్రభాత్
హైదరాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

ప్యారడైజ్
సికింద్రాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥

[Nima]

నేటిరాత్రి నేటిరాత్రి

ఫిల్మాలయ అండ్ ఎమ్. ముఖర్జీవారి,

దిల్ దేకే దేఖో

తా: ఆషాఫారెఖ్, సమ్మికపూర్, సులోచన, రాజ్ మెహర, వాస్తి, రాజేంద్రనాథ్, ముంతాజ్‌అలి, సురేందర్, సిద్ధు, మాలిక.

నిర్మాత: నసీర్ హుసేన్. దర్శకుడు: ఎస్. ముఖర్జి. సంగీతం: మిస్ ఖన్న.

ప్యాలెస్
హైదరాబాద్.
ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30

అజంతా
సికింద్రాబాద్.
ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30

రెండు టాకీసులలోను నేడు. రేపు 4 ఆటలు:
12-15, 3-15, 6-30, 9-30

రెండు థియేటరులలోను సోమవారము నుండి 3 ఆటలు:
3-15, 6-30 మరియు 9-30.

[Trupix] —చిత్రకళా పిక్చర్స్ విడుదల.

విజయవంతమైన 4 వ సంయుక్త వారము

ముత్యాల ముగ్గు



ముత్యాలపేటి అందాల ఉత్తమ జానపద చిత్రము.
రెండు థియేటర్లు ప్రేక్షకులచే కిక్కిరిసి పోవుచున్నవి.

శ్రీ వెంకటరమణ ఫిలిమ్స్

బాలనాగమ్మ

(తెలుగు)

దర్శకత్వం: వేదాంతంరాఘవయ్య.

సంగీతం: టి. వి. రాజు. మాటలు & పాటలు: సముద్రాల (జూనియర్)

తా॥ అంజలీదేవి, రాజసులోచన, సూర్యకళ, హేమలత, ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, రేలంగి, సి. ఎస్. ఆర్.

దీపక్ మహల్
హైదరాబాద్.

రాజేశ్వర్
సికింద్రాబాద్.

రాజరాజేశ్వరి
వరంగల్.

ఆటలు: 2-15, 6-00, మరియు 9-30 గం॥

[Nima] —శ్రీ వేణువల్ ఆర్ట్ పిక్చర్స్ విడుదల.

4 వ సంయుక్త వారము.
గురుదత్ ఫిలిమ్స్ సమర్పించు

కాగజ్ - కె - ఫూల్

తా॥ వహీదారెహమాన్, గురుదత్, జేబినాజ్, జానీవాకర్.

అశోక్ మనోహర్

హైదరాబాద్. సికింద్రాబాద్.

అక్టోబరు 18 తేదీ వరకు 2 థియేటర్లలోను ప్రతిరోజు 3 ఆటలు.
3-30, 6-30, 9-30 గం॥

(Trupix) జ్యోతి డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

పసందైన 14 వ సంయుక్త వారము.
ప్రతి వారుతప్పక చూచి ఆనందించవలసిన చిత్రము.

రాజశ్రీ ప్రొడక్షన్స్

"శభాష్ రాముడు"

(తెలుగు)

తా॥ ఎస్. టి. రామారావు, గిరిజ, గుమ్మడి, రమణమూర్తి, రేలంగి, శాంతారావు, మాలిని.

సాగర్
హైదరాబాదు.

అలంకార్
సికింద్రాబాదు.

మార్కండేయ-వరంగల్.

ఆటలు: 2-15, 6-00 మరియు 9-30 గం॥

(Nima) రాజశ్రీ రిలీజ్.

8 వ సంయుక్త వారము

అనువమ్ చిత్రా వారి

* సంతాన్ *

తా॥ రాజేంద్రకుమార్, కామినికదం, నజీర్ హుసేన్, డేవిడ్, బాలనటి అశ్విని, కొత్తనటి రీటారాయ్.

కథ: పండిట్ ముఖరంశర్మ. దర్శకత్వం: జ్యోతిస్వరూప్. సంగీతం: దత్తారాయ్.

జమ్ఖుడ్ - హైదరాబాదు. చిత్ర - సికింద్రాబాద్.

ఆటలు: 3-30, 6-30 9-30 గం॥

[Trupix] కవితా పిక్చర్స్ రిలీజ్.

కమ్యూనిస్టుల దౌర్జన్యం

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

[స్వ. వి.]

ఖమ్మం, అక్టో 16

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీహీరాలాల్ మోరియా ఈరోజున ప్రకటన చేస్తున్నారు:

"జిల్లాలో కమ్యూనిస్టులు మళ్ళీ బందిపోటుదొంగల్లా మూకదండుగా దౌర్జన్యకాండకు తయారవుతున్నారు. ఇటీవల మధిర తాలూకా పూసలపాడు గ్రామంలో మరియు ఇల్లెందు తాలూకా గార్ల గ్రామంలో విడిచిపెట్టిన తమచర్యల్ని మళ్ళీ ప్రారంభించారు. గార్లలో రామదాసు పేరుగల కమ్యూనిస్టు కార్యకర్త ఆధ్వర్యంలో కొందరు గుండాలు కాంగ్రెస్ కార్యకర్తలపై దాడిజరిపారు. కార్యకర్తలు తీవ్రంగా గాయపడ్డారు. ఇంకా గార్ల మండల కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి శ్రీ జల్ రామ్‌గారిని ఇంకా కొందరు కార్యకర్తలను దెబ్బలు కొట్టాలని యత్నిస్తూన్నట్టు తెలుస్తున్నది. ఈ కారణంగా ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. హింసాకాండకూ గుండాయిజానికీ మొదటి మరీ అలవాటుపడ్డ కొందరు కమ్యూనిస్టులు గార్ల ప్రాంతంలో వుంటున్నారు- వీరి అండతో కాంగ్రెస్ కార్యకర్తలపై ఈ దౌర్జన్యచర్యలు జరుపబడుచున్నవి- ఇద్దరు గాయపడ్డ వ్యక్తులు ఆస్పత్రిలో చేర్చబడ్డారు- కమ్యూనిస్టులు ఇంకా ఇలాగే దుర్మార్గాలు కొనసాగించినట్లే చాలా విషమదశకు రాగలవు. ఈ దశకు కమ్యూనిస్టుపార్టీదే పూర్తి కార్యత అయి వుండగలదు.

ఈ దౌర్జన్యవరుల చర్యల ద్వారా గార్లప్రాంతంలో కమ్యూనిస్టులు తమ పార్టీ ప్రభావాన్ని పెచ్చుచేసుకోవాలని చూస్తున్నారు. ఇందుకు పంపించినపూర్తి వివరాలు మావద్దవున్నవి- ప్రభుత్వం వెంటనే ఈ దౌర్జన్యవరుల తర్యలను అరికట్టి శాంతిభద్రతలను కాపాడవలసినదిగా కోరుతున్నాను-

రాష్ట్రంలో 25 వందల మంది నిరాశ్రయత

గత ఐదురోజుల నుండి కురుస్తున్న అధికవర్షాలవల్ల

కాకినాడ, అక్టో 16

కాకినాడలోని శాస్త్రీనగర్, తూర్పు జిల్లాలో గత ఐదురోజుల నుండి కురిసిన వర్షాలవల్ల 25 వందల మందికి పైగా నిరాశ్రయులయినవారని తెలుస్తున్నది-

అమెరికా జిల్లాలో కొన్ని వంటపూర్తిగా దెబ్బతిన్నవి- చేరువెనగ వంటకు గూడ చాలా నష్టం వాటిల్లినది- కొన్ని లక్షల రూపాయల మేరకు ఆస్తినష్టం సంభవించినది.

వేలం అమ్మకము

ఉప్పల్‌గంజ్ పోలీసు స్టేషన్ పెనుకబోర్ జాబాలో గల వెం. [illegible] పశ్చాయింటిని 18-10-59 ఉ 10-00 గంటలకు వేలం వేయబడును.

ఖమర్ అండ్ కంపెని,
అక్షవిర్స్, శంకర్‌బాగ్.
(S. S)

గొప్ప వేలం అమ్మకం

ఆంధ్రప్రదేశ్ సివిల్ కోర్టు కమిషనర్‌గారి ఆజ్ఞతో కీర్తి శేషులైన శ్రీ నవాబ్ వలీఉద్దౌలా గారి పూర్వులు అసిఫియా ఖైరాతాబాద్‌లో నిమ్మోటురోడ్డును ఆనుకొని అన్ని మౌతవ సౌకర్యాలతో 628 నుంచి 626 వరకు నెంబర్లుగల పక్కా బంగళాలున్నూ. వాటికి ఎదురుగా వున్న 1600 చ॥ గజ స్థలములో మార్కెట్టు దుకాణాలకొరకు పునాదులు నిర్మించబడిన స్థలమున్నూ అక్టోబర్ 18 వ తేదీ ఉదయం 10-00 గంటలకు వేలం వేయబడును.

ముసాద్దక్ కంపెనీ,
గవర్నమెంట్ అక్షనీర్స్,
శక్తాబాద్ - హైదరాబాద్.
(S. S)

రాష్ట్రప్రజల సౌకర్యార్థం అల్వాలలో సంస్కృత విశ్వవిద్యాలయం

పర్వర చాలనిరాష్ట్రప్రభుత్వానికి, విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టో 16

జేగంబజారు లోని సనాతన ధర్మభవన్‌లో జరిగిన పౌర సమావేశంలో దక్షిణాది ప్రజల సౌకర్యార్థం అల్వాలలో సాంప్రదాయసిద్ధమైన సంస్కృత విశ్వవిద్యాలయమును స్థాపించవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేయడమైంది ఈసమావేశానికి సత్యనారాయణశర్మ అధ్యక్షత వహించారు. కేంద్ర సంస్కృత విద్యా పరిషత్తుకు తగు విధంగా మిన్నాలని విజ్ఞాపనను అభ్యర్థించడమైనది. సంస్కృత విశ్వ విద్యాలయాన్ని కమిషన్ ప్రసాదించేవర పర్వరచాలని సూచించడమైనది.

ప్రజాస్వామిక వికేంద్రీకరణలో రాజస్థాన్ ముందంజ

మెహతాసంఘం సిఫారసులు రాష్ట్రవ్యాప్తంగా అమలు

న్యూఢిల్లీ అక్టోబర్ 16

ప్రతిజిల్లాలో ఒక బ్లాకు చొప్పున 1958 జూలై ఒకటినుంచి 20 బ్లాకులలో ప్రజాస్వామిక వికేంద్రీకరణ ప్రయోగాన్ని సాగించడం ఆంధ్రప్రదేశ్ మొదటి రాష్ట్రమే అయినా, యీ విషయమై బలవంతరాయ్ మెహతా సంఘం చేసిన సిఫార్సులను రాష్ట్రవ్యాప్తంగా అమలు జరిపిన తొలిరాష్ట్రం రాజస్థాన్.

పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తుల చట్టం-1959-క్రింద యిప్పుడున్న 122 సమాజాభివృద్ధి బ్లాకులన్నిటిలోనూ, సమాజాభివృద్ధి కార్యక్రమం క్రిందికిరాని మరో 110 బ్లాకులలోనూ రాజస్థాన్ ప్రభుత్వం పంచాయతీ సమితులు నేర్పాటు చేస్తున్నారు- రాష్ట్రంలోని 26 జిల్లాలలోనూ జిల్లాపరిషత్తు లేర్పాటు చేస్తున్నారు.

బ్లాకు స్థాయిలో బ్లాకు అభివృద్ధి సంఘానికి బదులుగా యిప్పుడు పంచాయతీసమితి ఏర్పడుతుంది. పంచాయతీల కార్యకలాపాలపై ఆ సమితిదే పర్యవేక్షణ- ఈ సమితి కార్యక్రమం బహుముఖస్పృతమైనది. బ్లాకుప్రాంతాల్లో ప్రస్తుతం వివిధ అభివృద్ధిశాఖలు నిర్వహిస్తున్న కార్యక్రమాలను పంచాయతీసమితులే నిర్వహిస్తాయి-

ఆ ప్రాంతాలలోని గ్రామ పంచాయతీలకూ, తహసీల్ పంచాయతీలకూ మాటిగా ఎన్నుకోబడ్డ సర్‌పాంచీలందరూపంచాయతీసమితి సభ్యులుగావుంటారు- వీరికితోడు, పెద్దయ్యిడుకూలాలాంతుల ప్రతినిధులూ, స్త్రీల ప్రతినిధులూ, కృషి పండిట్‌లూకూడా అందులో సభ్యులుగా వుంటారు- ఈ ప్రత్యేక ప్రతినిధులను సమితి సభ్యులుగా చేర్చుకునే అధికారం ప్రభుత్వానికిగాక పంచాయతీ సమితి సభ్యులే వుంటుంది- ఆ ప్రాంతానికి చెందిన శాసనసభాసభ్యులు యీ సమితిలో అనుబంధ సభ్యులుగా వుంటారు- వారికి ఓటు లేదేహక్కు వుండదు-

పంచాయతీ సమితుల కాలపరిమితి మూడు సంవత్సరాలు- అయితే సమర్థులైన, అనుభవజ్ఞులైన వ్యక్తులను సభ్యులుగా ఎన్నుకునేందుకు వీలుగా మొదట ఏర్పడ్డ పంచాయతీ సమితుల కాలపరిమితి ఐదేళ్ళన్నర సంవత్సరాలు మాత్రమే- అలాగా అన్ని పంచాయతీలకూ ఎన్నికలు పూర్తి అవుతాయని ఆశ- పంచాయతీ సమితులకు ప్రధానమంత్రి, ఉపప్రధానూ సభ్యులే ఎన్నుకుంటారు- ఈ పంచాయతీ సమితులు స్థాయీసంఘాలద్వారా పని చేస్తాయి- స్థాయీసంఘాలు కనీసం మూడు వుండాలని నిర్దేశించారు- ఇవి ఉత్పత్తి కార్యక్రమాలనూ, పాంథిక సేవా కార్యక్రమాలనూ, ఆర్థిక పాలక విషయాలూ, పన్నుల వ్యవహారాలూ చూస్తాయి-

పంచాయతీ సమితులకు నిధులు

తమ కార్యతలను నిర్వర్తించడానికి సరిపడేటంత సొమ్మును ప్రభుత్వాయంలోంచి యీసమితులకు కేటాయిస్తారు- ఇతర అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరిపేందుకు వలసిన సొమ్మును సమకూర్చుకునేందుకుగాను వాటికి పన్నులు విధించే అధికారం కూడా వుంటుంది- అయితే, యీ సమితులు విధించేపన్నులు వేరూ, గ్రామపంచాయతీలు విధించే పన్నులు వేరూను- పంచాయతీలు విధించే పన్నులు వేరూను- పంచాయతీసమితి, లేదా గ్రామపంచాయతీ తమ ఇరవులను పెంపొందించుకోగలిగిన శక్తిని బట్టి, అవిచేపట్టే కార్యక్రమాలవిషయం ఆధారపడి వుంటుంది- పైగా, దానిని బట్టి అవి పహిస్తున్న కార్యతనూ, ఆదితలపెట్టిన కార్యక్రమ కాలవ్యాప్తినికూడా తెలుసుకోవచ్చును-

తమ బడ్జెటునూ, అభివృద్ధి ప్రణాళికనూ రూపొందించుకునేందుకు పంచాయతీ సమితులకు పూర్తి స్వేచ్ఛ వుంది- ఈ సమితి నిర్ణయం తీసుకోగానే, దానినిఆలస్యంలేకుండా అమలు జరిపే కార్యత బ్లాకు ప్రాంతాలలో బ్లాకు డెవలప్మెంటు ఆఫీసరుది- ఇతర బ్లాకుల్లో తహసీల్ దారుది-

పంచాయతీసమితి సూచనల ప్రకారం బ్లాకుప్రాంతాలలో విస్తరణశాఖోద్యోగులతోనూ, యితర బ్లాకులలో అక్కడ వున్న సిబ్బందితోనూ విలాస్ అధికారి - [బ్లాక్ డెవలప్మెంటుఆఫీసరు] పని చేస్తారు- ప్రభుత్వం వివిధ శాఖల ద్వారా కల్పించిన పాలక సంబంధమయిన, సాంకేతికమైన సహాయాన్ని పంచాయతీ సమితి పూర్తిగా వినియోగించుకోవాలి- అయితే, సాంకేతిక విషయాలకు సంబంధించినంత వరకూ సాంకేతిక శాఖలిచ్చే సలహాలే శాసనం

జిల్లా పరిషత్తులు

జిల్లా పెద్దలతో కూడిన సంఘం జిల్లా పరిషత్తు- అందులో జిల్లాలోని పంచాయతీ సమితుల అధ్యక్షులూ, ప్రాంతంలోని పార్లమెంటుసభ్యులూ శాసన సభ్యులూ, కేంద్ర సహకార బ్యాంకు అధ్యక్షుడూ, సభ్యులు. జిల్లా కలెక్టరు పదవిరీత్యా సభ్యులుగా ఉంటారు. ఆయన ఓటుచేసే హక్కు ఉండదు- జిల్లా స్థాయిలో పని చేసే యితర ఉద్యోగులు ఈ సమితి కార్యక్రమంలో పాల్గొనవచ్చును- ఈ పరిషత్తు పర్యవేక్షణ సంఘంగానూ, సమన్వయ సంఘంగానూ పనిచేస్తుంది- అన్ని పంచాయతీ సమితుల బడ్జెటులనూ పరిశీలిస్తుంది- రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు కేటాయించిన ప్రత్యేక గ్రాంటులను జిల్లా లోని సమితులన్నింటికీ పంచుతుంది. ఈ సవరణలు చేయాలంటూ పంచాయతీసమితులకు వాటి బడ్జెటులను తిరిగిపంపే అధికారంజిల్లా పరిషత్తులకు ఉంది. జిల్లా పరిషత్తు పంచాయతీ సమితులకు వారి బడ్జెటును తిరిగి పంపేందుకు కొంత గడువు నిర్దేశించారు. గడువులోగా బడ్జెటును ఆమోదించి పంపకపోతే నిర్ణయంతీసుకున్న కార్యక్రమాలపై సొమ్ముఖర్చు పెట్టేందుకు కలెక్టరు పంచాయతీ సమితులకు అధికారమిచ్చేందుకు అవకాశము ఉంది.

పరిషత్తు కాలూకు జిల్లా అభివృద్ధి ఆఫీసరుగా కలెక్టరు వహించే పాత్ర కీలకమయినది- గ్రామపంచాయతీలూ పంచాయతీ సమితులూ, జిల్లా పరిషత్తులూ ప్రభుత్వోద్యోగులుగల సహాయ సహకారాలను స్వీకరిస్తూ క్రమ పద్ధతులలో అభివృద్ధిచెందేటట్లు చూసే బాధ్యత ప్రభుత్వ ప్రతినిధిగా జిల్లా కలెక్టరుది. సమన్వయం సరిగా కుదిరేటట్లు చూడాలి. రాష్ట్ర ప్రణాళిక స్థూల స్వరూపానికనుగుణంగా జిల్లా ప్రణాళికలు సమంగా రూపొందేట్లు చూడాలి- జిల్లాపరిషత్తుచేసిన నిర్ణయములు సరిగా అమలుజరిగేట్లు చూసే బాధ్యత కూడా ఆయనదే.

అల్వాలలో సంస్కృత విశ్వ విద్యాలయం

పర్వర చాలనిరాష్ట్రప్రభుత్వానికి, విజ్ఞప్తి

హైదరాబాద్, అక్టో 16

జేగంబజారు లోని సనాతన ధర్మభవన్‌లో జరిగిన పౌర సమావేశంలో దక్షిణాది ప్రజల సౌకర్యార్థం అల్వాలలో సాంప్రదాయసిద్ధమైన సంస్కృత విశ్వవిద్యాలయమును స్థాపించవలసినదిగా రాష్ట్రప్రభుత్వాన్ని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం చేయడమైంది ఈసమావేశానికి సత్యనారాయణశర్మ అధ్యక్షత వహించారు. కేంద్ర సంస్కృత విద్యా పరిషత్తుకు తగు విధంగా మిన్నాలని విజ్ఞాపనను అభ్యర్థించడమైనది. సంస్కృత విశ్వ విద్యాలయాన్ని కమిషన్ ప్రసాదించేవర పర్వరచాలని సూచించడమైనది.

బొంబాయి రాష్ట్ర భవిష్యత్తుపై నిర్ణయం

మెజారిటీ ప్రజలకుఅనుకూలంగా ఉండగలదని శ్రీమతి గాంధి

బంగాళూర్, అక్టో 16

ప్రస్తుత బొంబాయి రాష్ట్ర భవిష్యత్తును గూర్చి త్వరలో మెజారిటీ ప్రజలకు ఆమోదకరమైన రీతిగా నిర్ణయం తీసుకొనవలగలదని కాంగ్రెస్ ఎప్పుడూ ప్రజల వ్యాయమైన డిమాండ్లకు బలపరచగలదని కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరా గాంధి అన్నారు.

మహారాష్ట్ర పర్యటన సందర్భంగా పీరు ఇక్కడికి రాగా బ్రహ్మాండమైన స్వాగతం ఇవ్వబడినది. ఇక్కడ పెద్ద బహిరంగ సభలో మాట్లాడుతూ శ్రీమతి గాంధి పైవిషయాన్ని ప్రస్తావించారు.

కాంగ్రెసుకు కొత్త నియమావళి

పక్షం రోజులలోగా సిద్ధం

బెంగుళూరు, అక్టో 16

కాంగ్రెసు నూతన నియమావళిని సిద్ధంచేస్తున్న మైసూరు మాజీముఖ్యమంత్రి కె. హనుమంతయ్య తాము ఒక పక్షంరోజులలోగా దీనిని కాంగ్రెసు అధ్యక్షురాలికి అందజేయగలమని అన్నారు- పలువురు ప్రముఖ కాంగ్రెసు వాదులతో సంప్రదించిన మీదట తాము ఈ నియమావళి రచనకు ఉపక్రమించామని, బాటకపు వక్తవ్యాలనివడం, ఎన్నికలలో అవినీతి, వివిధ బాధ్యతలందుగల కాంగ్రెసు నాయకులు పరస్పరం విమర్శించుకోవడం లాంటి అవసవ్యాల నిర్మూలన ఈ నూతన నియమావళి చేయగలదని సంస్థలోకి కొత్తవారిని తేగలదని వివరించారు-

ఖాసింపై మరోమారు హత్యాప్రయత్నం

డెమాస్కస్, అక్టో 16

ఇరాకుప్రధాని మే జర్ జనరల్ అబ్దుల్ ఖాసిం ఆస్పత్రిలో ఉన్న కాలంలో హత్యచేయుటకు మరో స్థిత్యత్నం జరిగినదని బగ్దాద్ రేడియో గత రాత్రి ప్రకటించినది.

కాంగ్రెసులో పి. ఎస్. పి. కలుపదు

శ్రీ ప్రేమ్‌ఖాసిన్ ఖండన

బొంబాయి, అక్టోబర్ 16

ప్రజాసోషలిస్టుపార్టీ కాంగ్రెసులో చేరిపోనున్నదని కొన్ని పత్రికలలో ప్రచురితమైన వార్తల పి- ఎస్- పి- సంయుక్త కార్యదర్శి శ్రీ ప్రేమ్‌ఖాసిన్ ఖండించారు. ఈ వార్తలు నిరాధారమైనవని బొంబాయి రాష్ట్రప్రజాసోషలిస్టులు కొందరు వీనిని ప్రచారంచేసి ఉండవచ్చునని అన్నారు.

సాహిత్యానికి సమాజోద్ధరణమే అక్ష్యం

విద్యాపరిషత్తు సాహితీ సదస్సులో శ్రీ జటావల్లభుల పురుషోత్తం వివరణ

విజయవాడ, అక్టో 16

ఆంధ్రప్రదేశ్ విద్యాపరిషత్తు ఆధ్వర్యాన ఈమధ్య విజయదశమిసాహిత్య గోష్ఠి "విద్యానికేతనం"లో జరిగింది- సభకు శ్రీ చివుకుల మార్కండేయ శాస్త్రిగారు అధ్యక్షత వహించారు- శ్రీ జటావల్లభుల పురుషోత్తం గారు సభా ప్రారంభం చేయుచు ఇలా అన్నారు: "సర్వశాస్త్ర సమన్వయమే సాహిత్యం- పంచశాస్త్ర జ్ఞానం పలవ సర్వశాస్త్ర ప్రవేశంకూడ కల్గుతుంది- సమాజోద్ధరణం విషయంలో ఏ ఒక్క ప్రత్యేక శాస్త్రానికేచిక్కి సాహిత్యానికి ఉంది- బుద్ధి పూర్వకంగా అనేక మహనీయులు పొందువరిచారు. రవ సిద్ధాంతాన్ని బహుధా ప్రవచించిన వారు భారతీయులయిన ఆలంకారికులే- అయితే నిరాలంబమైనదానిని మానవుడు వహించలేడు- సంగీతానికి శక్తి ఎంతటి ఉదాత్తమయిన మేళన మో సాహిత్యానికి ఉపదేశ కృత్యం అలాంటిదే-"

తరువాత అధ్యక్షులు "మనోవికాసానికి సాహితీ సమాజీవనం ముఖ్యం దీని మూలంగా సాహితీపరులు పరస్పరం అర్థంచేసికొని దేశానికొక మహత్తర దివ్యసందేశాన్ని ప్రసాదిస్తారు. అట్టి కార్యక్రమానికి గోష్ఠులెంతైనా అవసరం" అన్నారు-

విద్యా పరిషత్కార్యదర్శులు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు ఆత్మయుడం అనే తమ నూతన కావ్యఖండమును చదివి వివరించారు. శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రిశాస్త్రి రచించు నూతన ప్రబంధంలోని కృష్ణాది పద్యాలు శ్రీ మల్లాగి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు తాము సంస్కృతీకరించిన తెనాలి రామకృష్ణుని నిగమ శర్మోపాఖ్యానంలోని కొన్ని శ్లోకాలు చదివారు- శ్రీ కంకంపాటి రామగోపాలకృష్ణమూర్తిగారు బాల సాహిత్యమును గూర్చి వివరించి తమ స్వీయ రచనల నుండి కొన్ని కవితా ఖండాలనుగానం చేశారు. శ్రీ యస్-వి-యల్ నరసింహంగారు 'కవి-ఆత్మానుభూతి' అనే విషయాన్ని ప్రాచ్య పాశ్చాత్యోదాహరణములతో వివరించారు. శ్రీ కాసిమంచి శ్రీ హరిశాస్త్రిగారు నన్నయ శర్మిష్ఠ అనే అంశంపైఉపన్యసించారు. శ్రీ ధూళిపాళ శ్రీరామమూర్తిగారు శ్రీ మల్బిరామశాస్త్రి ప్రబంధాన్ని ప్రశంసించారు- శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి సంస్కృతీకరణం కొన్ని శ్లోకాల మూలాన్ని అధిగమించిన దన్నారు. పరిషత్కార్యదర్శి శ్రీ మదుసూదనాచారి వందన సమర్పణ చేయుచు మరలనవంబరు 1వ తేదీన శారదాస్తవ అయంతి ఈ పరిషత్కార్యక్రమ జరుగునని చెల్లించారు-

నాగార్జున కొండలోని పురాతన శిలాలయము అక్టోబర్ 12వ తేదీన ప్రధాని నెహ్రూ శిలకిస్తున్నప్పటి ఫొటో. ముఖ్యమంత్రి పటాలు కూడ యిందు చూడవచ్చు.

కేరళ పరిపాలనా వ్యవహారాల పైకేంద్రంతోసమాలోచన

ఢిల్లీకి కేరళగవర్నర్ కార్యదర్శి ప్రయాణం

త్రివేండ్రమ్, అక్టో 16

కేరళ గవర్నరు సంజీవారెడ్డి- రావు కేరళరాష్ట్ర పరిపాలనా అంశాలపై కేంద్రప్రభుత్వంతో సంప్రదించుటకు నేడు ఢిల్లీ వెళ్లారు- వీరు అక్టోబరు 21వ తేదీ త్రివేండ్రమ్‌కు తిరుగొచ్చగలరని భావింప బడుచున్నది-

విమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ రావు మార్చి ఆఖరువరకు కేరళలో ఎన్నికలవాయిదా వేయాలన్న కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థనను గూడా కాంగ్రెసుతో సంప్రదించ గలమన్నారు- దినపత్రికలు కేరళ ప్రభుత్వానికి ఎట్టి ప్రత్యేక అభిప్రాయాలు లేవని అన్నారు- వీలయినంత త్వరగా ఎన్నికలు జరుపాలని కాంగ్రెస్ కార్యకర్తగతంగా భావిస్తున్నామన్నారు- కేరళలో ఎన్నికలు జరిగిన జనవరి తొలి భాగంలో గాని లేక మార్చి ఆఖరులోగాని తగునని ఎందుకనగా ఫిబ్రవరి మార్చి నెలలు పంటల కోతకాలమని సూచించారు.

సహకార చక్కెరఫ్యాక్టరీ

బాదామీ స్థాపనకు బొంబాయి ప్రభుత్వ ఆమోదం

షోలాపూర్, అక్టో 16

అక్కల్‌కోట్ బాదామీ సహకార చక్కెర ఫ్యాక్టరీ స్కీముకు బొంబాయి ప్రభుత్వం మంజూరుచేసినది. ఇక్కడికి 60 మైళ్ల దూరంలోగల మాల్ పి వాస్‌లో గల బాదామీవద్ద ఈ ఫ్యాక్టరీ ఏర్పరచబడగలదు.

బాయిలర్లు, సూపర్ హీటరు ట్యూబుల తయారీకి ప్రమాణాలు

న్యూఢిల్లీ, అక్టో 16

బాయిలర్లు, సూపర్ హీటర్ ట్యూబులను కార్బన్ స్టీలు నుంచి తయారుచేయడానికి భారత ప్రమాణీకరణ సంస్థ ప్రమాణాలను నిర్ణయించి ప్రకటించింది-వాటినిగురించి అభిప్రాయాలు తెలువదలచినవారు ఈ నెల 25వ తేదీలోగాన్యూఢిల్లీలోని భారత ప్రమాణీకరణసంస్థ కార్యాలయానికి పంపాలి-

రెవిన్యూ మంత్రి పర్యటన కార్యక్రమం

హైదరాబాద్, అక్టో 16

రెవిన్యూ శాఖామంత్రి శ్రీ కొండా వెంకట రంగారెడ్డి 1959 అక్టోబరు 21 వ తేదీ రాత్రి బయలుదేరి విజయవాడ వెడతారు- అచ్చటి నుంచి గుంటూరుకు, కర్నూలుకు వెడతారు, అక్టోబరు 25 వ తేదీ ఉదయం 5-11 గంటలకు హైదరాబాదుకు తిరిగి వస్తారు-

మంత్రి అక్టోబరు 26 వ తేదీ సాయంత్రం 6 గంటలకు బయలుదేరి హనుమకొండ వెళ్ళి 28 వ తేదీ ఉదయం 10-30 గంటలకు రాజధానికి తిరిగి చేరుకుంటారు.

వారు అక్టోబరు 28 వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిజామాబాదుకు బయలుదేరి వెడతారు- 29వ తేదీ రాత్రి 12 గంటలకు నగరానికి తిరిగివస్తారు-

శ్రీ రంగారెడ్డి మళ్ళీ అక్టోబరు 30 వ తేదీ ఉదయం 10 గంటలకు బయలుదేరి పశ్చిమ హైదరాబాదు జాలూకాలోని హుసేన్ సాగర్ దగ్గరికి వెళ్ళి అదేరోజు ఉ. 11-30 గంటలకు హైదరాబాదుకు తిరిగివస్తారు.

ప్రధానోపాధ్యాయుల అక్కౌంటు పరీక్షా ఫలితాలు

1959 జూలై నెలలో జరిగిన ప్రాథమిక మరియు శిక్షణ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల అక్కౌంటు పరీక్షలో ఉత్తీర్ణులైనట్టి అభ్యర్థుల రిజిస్టరు నెంబర్లు యీ క్రింద ఇవ్వబడినవి.

1 2 3 4 12 14 15 25 26 30 31 32 36ఎ 39 40 41 44 45 48 49 50 51 54 55 59 60 63 64 64-ఎ 65 66 67 69 71 72 75 76 80 81 85 86 97 99 100 101 107 109 113 115 121-

కార్మిక సంఘాల నమోదు

పశ్చిమకృష్ణా వకీలాల బ్యాంకు ఉద్యోగుల సంఘం గవర్నర్‌పేట, విజయవాడ భారత కార్మిక సంఘాల చట్టంక్రింద నమోదు చేయబడింది. ఈ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా శ్రీయుతులు డి-వి-ఆర్-ఎస్- పతి, సిహెచ్- వెంకటేశ్వరరావు గారులు వ్యవహరిస్తున్నారు.

మునిసిపల్ పరిపాలన సంఘం, బోధన్‌రోడ్డు నిజామాబాదు పైకోర్టు క్రింద నమోదుచేయబడింది. ఈసంఘం అధ్యక్షుడుగా శ్రీ దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా శ్రీ జమీల్ రహమాన్ వ్యవహరిస్తున్నారు-

బర్మాకు సోవియట్ వస్తువుల ఎగుమతి

మాస్కోలో ఒడంబడిక

మాస్కో, అక్టో 16

బర్మా సివిల్ సప్లయి శాఖాధికారి శ్రీ యు పో వి వాయక్ శ్వాన మాస్కోకు వచ్చివుంటున్న ఒకతర్కీస్ కొమగోలసంఘం, సోవియట్ వస్తువులను కొనడంగురించి విదేశవాణిజ్యమంత్రిత్వశాఖతోను, "ఎక్స్‌పోర్ట్ లెన్." "రాట్నెక్స్‌పోర్ట్" సంస్థలతోనూ సంప్రదింపులు జరిపింది. నేహ పూర్వక వాతావరణంలో జరిగిన యీ సంప్రదింపుల ఫలితంగా బర్మాకు సోవియట్ వస్తువుల ఎగుమతికి ఒప్పందాలు జరిగాయి.

జీవిత భీమా వ్యాపారంలో రూ. 209 కోట్లు పెరుగుదల

ఖర్చు నిష్పత్తి తగ్గుదల; వార్షిక నివేదికలో వెల్లడయిన అంశాలు

న్యూఢిల్లీ, అక్టో 16

జీవితభీమా కార్పొరేషను 1958వ సంవత్సరంలో చేసిన మొత్తం వ్యాపారం గతసంవత్సరం వ్యాపారం కంటె బాగా ఎక్కువని జీవిత భీమా కార్పొరేషను రెండవ వార్షిక నివేదికలో వెల్లడించబడింది. ఈ నివేదికను ఆమోదించి ప్రభుత్వానికి సమర్పించారు-జీవితభీమా కార్పొరేషను పనిప్రారంభించి మూడేళ్ళు పూర్తయ్యాయి- నివేదికలోని ముఖ్యాంశాలు ఇవి:

అమలులోవున్న మొత్తం వ్యాపారం:-జీవితభీమా జాతీయం చేయడానికి పూర్వం ఆత్యధిక వ్యాపారం జరిగిన 1953. 54. 55 సంవత్సరాలలో 1953లో జీవితభీమా వ్యాపారం 44 కోట్ల రూ. లు పెరిగింది- 1954 లో 120 కోట్లు పెరిగింది- 1955 లో 37 కోట్లు పెరిగింది- 1958వ సంవత్సరం ఆఖరుకు జీవిత భీమా వ్యాపారం మొత్తం 1682 కోట్ల రూ. లు. 1958లోని వ్యాపారం 1957లో వ్యాపారంకంటె 209 కోట్ల రూ. లు ఎక్కువ- ఇంత పెరుగుదల యింతకు ముందెప్పుడూ లేదు-

రద్దుఅయిన మొత్తం:- 1957 వ సంవత్సరంలో లోగడ రద్దు అయిన వ్యాపారం పునరుద్ధరణ మొత్తం పోను భీమాచేసినమొత్తం రద్దుఅయిన మొత్తానికి ఆ సంవత్సరంలో అమలులోవున్న పగటు వ్యాపార మొత్తం యొక్క నిష్పత్తి మాటికి 6.4 వంతులు- 1958 లో రద్దు అయిన వ్యాపారం వివరాలు- తయారు చేస్తున్నారని వార్షిక నివేదికలో పేర్కొన్నారు- జీవిత భీమా కార్పొరేషను అధ్యక్షులు, శ్రీ వి- ఎ- గోపాలకృష్ణన్ క్రిందటి నెలలో జరిగిన జీవిత భీమా కార్పొరేషను 42వ సమావేశంలో మాట్లాడుతూ తలించినవివరాల ప్రకారం 1958లో రద్దు అయిన వ్యాపారం నిష్పత్తి మాటికి 4 5 వంతులని చెప్పారు-

జీవితభీమానిధి:- జీవిత భీమా నిధి 1957లో 410 41 కోట్ల రూ. లుకాగా 1958లో 447 81 కోట్లకు పెరిగింది-

ప్రీమియములవల్ల వచ్చిన ఆదాయం:-ప్రీమియముల ద్వారా వచ్చిన ఆదాయం 1958 డిసెంబరు ఆఖరుకు రూ. 73.08 కోట్లు- 1957 డిసెంబరు 31 వ తేదీతో అంతమైన 16 నెలల కాలంలోనూ వచ్చిన ఆదాయం రూ- 88 12 కోట్లు- 1956 ఆగస్టు 31తో అంతమైన అర్థసంవత్సరానికి వచ్చినఆదాయం రూ-37 56 కోట్లు- 1955 వ సంవత్సరంలో వచ్చిన ఆదాయం రూ 58 55కోట్లు.

వడ్డీరేటు:- ఆదాయపుపన్ను మినహాయింపుపోగా, యీ సంవత్సరంలో ఆదాయపు పన్ను మురకా క్రింద వచ్చిన మొత్తం కలుపుకొని అర్జించిన వడ్డీ రేటు సాలుకు మాటికి 3.52 వంతులు. ఇదంతకు ముందు లెక్కల మదింపు కాలంలో అర్జించిన వడ్డీరేటు మాటికి 3.74 వంతులు- ఈ సంవత్సరం మురకా యివ్వవలసిన ఆదాయపు పన్ను మొత్తం తగినంత యింకా రావలసివున్నందున యీ తగ్గుదల సంభవించింది. ఈ మురకా మొత్తాన్నికూడ లెక్కలోకి తీసుకుంటే యీ సంవత్సరంలో అర్జించిన వడ్డీరేటుక్రిందటి సంవత్సరపు వడ్డీ రేటుతో సమానం.

క్లెయిములు:- 1958 లో అదనపు లోపములతోసహా క్లెయిముల మొత్తం విలువ రూ. 25.05 కోట్లు. అందులో రూ. 7 00 కోట్లు భీమాదార్లు మరణించడంవల్ల సంభవించినవి. సుమారు 18 05 కోట్లు భీమా గడువు తీరినందున భీమాదార్లకు చెల్లించినవి.

ఖర్చు రేటు:-1958లో ప్రీమియములవల్ల వచ్చిన ఆదాయానికి ఖర్చుల రేటు యొక్క నిష్పత్తి మాటికి 29.2 వంతులు, అంతకు ముందు లెక్కల మదింపు కాలానికి యీ నిష్పత్తి మాటికి 27.3 వంతులు. మొదటి సంవత్సరం జరిగిన వ్యాపారానికి కమిషనుగా యిచ్చిన మొత్తం యీ సంవత్సరంలో వ్యాపారం బాగా పెరిగినందునఅసందర్భంలో అయిన ప్రారంభ ఖర్చుల కారణంగా ఖర్చు రేటు పెరిగింది. రినియల్ ఖర్చురేటు యీ సంవత్సరం మాటికి 15.46వంతులకు తగ్గింది. గత సంవత్సరం యిదిమాటికి 15.89 వంతులు.

పెట్టుబడులు:- కార్పొరేషను యొక్క వివిధ కార్యకలాపాలూ యీ నివేదికలో పొందుపరచబడ్డాయి. జీవిత, భీమా కార్పొరేషను జీవితభీమా వ్యాపారానికిసంబంధించినంత వరకూ మొత్తం పెట్టుబడి 31-12-58 నాటికి రూ. 420.94 కోట్లు.

నిర్వాహకులకు యిచ్చినవరిహారం-: 1959 జూలై 31వతేదినాటికినిర్వాహకులకు యివ్వవలసిన పరిహారాన్ని నిర్ణయించి 70 పార్టు ఏ కంపెనీలకూ 85 పార్టు బి కంపెనీలకూ 65 పార్టు సి కంపెనీలకూ మొత్తం 220 కంపెనీలకు యివ్వచూపారు. వీటిలో 69 పార్టు ఏ కంపెనీలు, 67 పార్టు బి కంపెనీలు, 46 పార్టు సి కంపెనీలు అమొత్తాలను ఆమ